నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
సోమవారం 23 మార్చి 2026 12 పేజీలు



# ఎల్పీజీ గ్యాస్ కొరతతో...
# సంక్షోభంలో హొటళ్లు, క్యాటరింగ్ రంగం




సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

దేశవ్యాప్తంగా వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత తీవ్రరూపం దాల్చింది. ఇరాన్--ఇజ్రాయెల్ యుద్ధం ప్రభావంతో సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో హోటళు ,, హాస్టళ్లు, ముఖ్యంగా క్యాటరింగ్ రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. గ్యాస్ అందుబాటులో లేకపోవడంతో కొన్ని హోటళ్లు తాత్కాలికంగా మూతపడగా,



మరికొన్ని టిఫిన్ ధరలను పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది.పండుగల సీజన్ ప్రారంభమవడంతో సమస్య మరింత తీవ్రమైంది. ఉగాది, శ్రీరామనవమి, రంజాన్‌తో పాటు పెళ్లిళ్ల వేడుకలు కూడా మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో పెద్ద ఎత్తున వంటలు సిద్ధం చేయాల్సిన క్యాటరర్లు గ్యాస్ కొరతతో ఆందోళన చెందుతున్నారు. కొంతమంది క్యాటరర్లు కొత్త బుకింగ్స్ తీసుకోవడం మానేయగా, మరికొందరు సేవలను పరిమితం చేస్తున్నారు.ఇంకొంతమంది పాత కట్టెల పొయ్యిల వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే కట్టెలపై వంట చేయడం సమయపరంగా, శ్రమపరంగా కష్టసాధ్యమని వారు చెబుతున్నారు. అంతేకాకుండా, కట్టెల పొయ్యిలపై వంట చేసే అనుభవం ఉన్న చెఫ్లు తక్కువగా ఉండటంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ప్రస్తుతం ఇలాంటి నైపుణ్యం ఉన్న వంటవారికి డిమాండ్ పెరిగింది.ఈ పరిస్థితులు కొనసాగితే పండుగలు, శుభకార్యాల నిర్వహణపై మరింత ప్రభావం పడే అవకాశం ఉందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్యాస్ సరఫరా త్వరగా సాధారణ స్థితికి చేరుకోవాలని హోటల్ యజమానులు, క్యాటరర్లు, ఈవెంట్ నిర్వాహకులు కోరుతున్నారు.

- గ్యాస్ కొరతతో హోటళ్లకు గట్టి దెబ్బ
- క్యాటరింగ్ రంగం కార్యకలాపాలు మందగింపు
- పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో ఇబ్బందులు
- ధరల పెంపుతో వినియోగదారులపై భారము
- త్వరగా సమస్య పరిష్కారం కోరుతున్న వ్యాపారులు

## స్కీములకు గండి.... స్కాంలకు ప్రోత్సాహం

- అన్ని వర్గాల ప్రజలను మోసం చేసే బడ్జెట్
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

8లో



సూర్య - పెద్దపల్లి రూరల్

## సీఎం రేవంత్ నాకు అన్యాయం చేశారు

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

సూర్య జగిత్యాల ప్రతినిధి

నాకు అన్యాయం చేసినవారిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం జగిత్యాలలో సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వల్ల నా గౌరవానికి భంగం కలిగిందని (మిగతా 8లో)



## ప్రజల ప్రాణాలకు.... జీవితాలకు విలువ లేదా...!?

- డంపింగ్ యార్డ్ ఏర్పాటును వ్యతిరేకించాలని నేతలకు అల్టిమేటం
- ధర్నాలు, దీక్షలకు సిద్ధమవుతున్న ప్రజలు
- డంపింగ్ యార్డ్ నువ్వు వ్యతిరేకిస్తూ గలవెత్తిన అఖిలపక్షం

8లో

సూర్య హుజురాబాద్



## నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

సూర్య పెగడపల్లి

8లో



## ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరిన సొంతింటి కల

**- లబ్ధిదారుల ఆనందం**

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల:నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు ఒక కలగా భావించబడుతుందని, ఆ కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరిందని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మొగిలి చైతన్య - నాగరాజు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో తమకు ఇల్లు మంజూరై నిర్మాణం పూర్తి కావడంతో ఆదివారం గృహప్రవేశం నిర్వహించుకుని ఆనందం వ్యక్తం



చేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహకారంతో గ్రామంలో 70 ఇళ్లను మంజూరు చేయించుకున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎప్పుడూ వెన్నంటి నిలుస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## దంత సమస్యలను నిర్లక్ష్యం చేయొద్దు

**- దంత వైద్యురాలు వనిత**

**సూర్య జగిత్యాల అర్బన్**

దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారి తీసే ప్రమాదం ఉందని జగిత్యాల కు చెందిన సృజన డెంటల్ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్. వనిత అన్నారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో డా. సృజన డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వనిత ఉచిత దంత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించి గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి సుమారు 100 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా వైద్యులు వనిత మాట్లాడుతూ ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరింతగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ - మల్లారెడ్డి , నాయకులు అవారీ చందు,కడమండ వెంకటి,గ్రామ యువకులు,ప్రజలు, మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**సూర్య, గొల్లపల్లి**




జగిత్యాల జిల్లాలోని గొల్లపల్లి మండలం మల్లన్నపేట గ్రామంలో సృజన డెంటల్ హాస్పిటల్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో ఆదివారం డా:వనిత ఉచిత దంత వైద్య శిబిర నిర్వహించారు. ఈ శిబిరం ద్వారా గ్రామ ప్రజలకు దంత పరీక్షలు చేసి, నోటి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ శిబిరానికి సుమారు 50 మంది ప్రజలు దంత వైద్య సేవలకు హాజరై ఉచితంగా వైద్య సేవలు పొందారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, దంత సమస్యలను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతిరోజూ దంత పరిశుభ్రత పాటించడం క్రమం తప్పకుండా డెంటల్ చెకప్ చేయించుకోవాలని వారు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆరోగ్య శిబిరాలను మరింతగా నిర్వహించేందుకు నిర్వాహకులు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సిద్ధెంకి లక్ష్మీ మల్లారెడ్డి,యువ నాయకులు అవారీ చందు,కడమండ వెంకటి,గ్రామ యువకులు,ప్రజలు,మాన్‌కైండ్ ప్రతినిధి దాసరి ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన బోర్ ప్రారంభం..

**సూర్య మెట్‌పల్లి**



మున్సిపల్ పరిధిలోని మూడవ వార్డు ఇందిరానగర్ ప్రజలకు నీటి కొరత తీర్చేందుకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా కౌన్సిలర్ బత్తుల నరేష్ బోరు వేయించి మోటర్ బిగించగా. ఆదివారం మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ. పట్టణంలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చేసేందుకు మున్సిపల్ ప్రత్యేక నిధులనుండి అవసరమైన చోట్ల బోరు బావిలు నిర్మించి నీటిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్ లు, యువకులు, మహిళలు, పాల్గొన్నారు.

## మున్నూరు కాపుల దినోత్సవంగా శ్రీరామ నవమి

**- రాష్ట్ర సెక్రటరీ జనరల్ హరి అశోక్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



శ్రీరామ నవమి పండుగను మున్నూరు కాపుల దినోత్సవంగా జరుపుకోవాలని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ పిలుపు నిచ్చారు. జిల్లా కేంద్రంలోని పటేండ్లవాడలో హరి నర్సయ్య పటేల్, పుప్పాల నారాయణ పటేండ్ల స్మారక భవన్ సమావేశం మందిరం లో ఆయన విలేకరుల తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రము లోనే ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గం త్రేతా యుగం, ద్వాపర యుగాల నుంచి తమ కుల మూల పురుషుడు జనక మహారాజు కూతురు తమ ఆడ బిడ్డ సీతాదేవి కళ్యాణం రోజును మున్నూరు కాపుల దినోత్సవం గా జరుపుకున్నారనే విషయం లో పౌరాణిక, చారిత్రక ఆధారలున్నాయన్నారు. మున్నూరు కాపులను బీసీ డి గ్రూప్ నుంచి ఏ గ్రూప్ కు మార్చాలని బీసీ కమిషన్ కు, మున్నూరు కాపుల కోసం మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ లకు వినతి పత్రం సమర్పించామన్నారు. ఈ సమావేశంలో జిల్లా మున్నూరు కాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి ఆరె దశరథం, కార్యదర్శి మహేందర్, రిటైర్డ్ తహసీల్దార్ పి. హన్మంత రెడ్డి,మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్,జగిత్యాల క్లబ్ మెంబర్ పుప్పాల నర్సింగా రావు,పాల్గొన్నారు.

## వీరశైవ సమాజ కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని ఈశా స్కూల్ సమావేశ మందిరంలో ఆదివారం వీరశైవ సమాజ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ వీరశైవ సమాజ అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని బసవేశ్వరుని సిద్ధాంతాలు మన భారత రాజ్యాంగానికి ప్రతీక అని అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి మాట్లాడుతూ వీరశైవ సమాజానికి కావలసిన వనరులను మున్సిపల్ పక్షాన సమకూరుస్తామని హామీ ఇచ్చారు. గౌరవాధ్యక్షులుగా మూలస్తం శివకుమార్, అధ్యక్షుడిగా కంది కైలాసం, ప్రధాన కార్యదర్శి హద్దునూరి నాగేంద్రం, ఉపాధ్యక్షులు సూరం వీరన్న, గుంటి నిరంజన్, కోశాధికారి సిద్ధాంతి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఊడే అవంతిక, అంగడి మఠం చరణ్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా గాజుల మహేష్, ముఖ్య సలహాదారుడు క్యాతం మహేందర్, కార్యవర్గ సభ్యులు నేరెళ్ల వెంకట్ ప్రమాణస్వీకారం చేశారు. వీరశైవ సమాజ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వీరశైవ కుటుంబం నుండి కౌన్సిలర్లు గా గెలుపొందిన మూలస్తం లావణ్య అల్లిపూర్ గ్రామ ఉపసర్పంచ్ వినయ్ కుమార్, వివిధ వార్డుల కౌన్సిలర్లు వీరశైవ సమాజ కుటుంబ సభ్యులు హాజరయ్యారు

## గుండాటి జగన్మోహన్ రెడ్డి ని పరామర్శించిన మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్

**సూర్య ఎండపల్లి**



మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి మామ గుండేటి జగన్మోహన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడగా, విషయం తెలుసుకున్న సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ ఆదివారం రోజున వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు, వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి పలు గ్రామాల సర్పంచ్ లు కొంగల జగదీశ్వర్ రెడ్డి ,వైస్ చైర్మన్, డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి పోలోజు శ్రీనివాస్ ఉప సర్పంచ్ శ్రీకాంత్ ,గాజుల విజయ్ సోమిశెట్టి రమేష్ గెల్లు శ్రీనివాస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మన్నె జితేందర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి కల్యాణం,బోనాల మహోత్సవం

**సూర్య,రాయికల్**



మండలం లోని మైతాపూర్ గ్రామం లోని యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి దేవాల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, కళ్యాణం నిర్వహించారు. గ్రామస్తులు,యాదవ సంఘం కుల పెద్దలు సమక్షంలో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని మహిళలు పెద్దఎత్తున మల్లన్న స్వామి వారికి బోనాలు సమర్పించారు. యాదవ సంఘం వారు ప్రతి ఇంటి ఇంటికి ఒక్కరూ బోనం ఎత్తుకొని ఒక్క పొద్దు తోని మల్లన్న స్వామి వారికి ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. మల్లన్న సన్నిధిలో అగ్ని గుండం ఏర్పాటు చేసి,ఈ అగ్ని గుండం ద్వారా భక్తులు నడకతో మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అందరికి యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్ర మం నిర్వహించారు. స్వామి వారికి హనుమాన్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అనంతరం స్వామి వారికి హనుమాన్ భక్తులు అధ్వర్యంలో యాదవ సంఘం అధ్యక్షులు బుస గంగా మల్లయ్య నివేదనం అన్నప్రసాదం నివేదించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు బుస గంగా మల్లయ్య సంగ మల్లయ్య,వంగ మల్లయ్య, నాగుల రాజేందర్, గంగుల చిన్న గంగార రం,నాగుల గంగయ్య,మహేష్, యాదవ సంఘం సభ్యులు,గ్రామస్తులు హనుమాన్ భక్తులు పాల్గొన్నారు

## మంచి నాయకుని కోల్పోయాము

**- ఏ.ఐ.బి.ఎస్,ల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్**

**సూర్య, రాయికల్**



ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ రాయికల్ మండల అధ్యక్షులు గుగ్లవత్ చిరంజీవి అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు ఘనంగా శ్రద్ధాం జలి ఘటించారు. ఈ సందర్భంగా ఆ సంఘం ఆల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు భూక్యా గోవింద్ నాయక్ మాట్లాడుతూ గుగ్లవత్ చిరంజీవి బంజారా సమాజ అభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. ఆయన ఆకస్మిక మరణం సంఘానికి తీరని లోటని తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి జి యు యస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రమేష్ నాయక్,సర్పంచ్ గుగ్లవత్ రాజేందర్ నాయక్,మలోత్ తిరుపతి నాయక్ , సురేందర్ నాయక్, భూక్యా శంకర్ నాయక్ ,బానోత్ ప్రకాష్ నాయక్,అంబాజీ నాయక్ ,భుక్య సుమన్ నాయక్,తదితరులు నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిరంజీవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.



నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 23 మార్చి 2026



# చేనేత కార్మికులకు కాంగ్రెస్ సర్కార్ ద్రోహం

**- బడ్జెట్‌లో భారీ కోతలపై బీఆర్ఎస్ ఆగ్రహం**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరించి, పద్మశాలీలను, నేతన్నలను ఘోరంగా మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఆదివారం సిరిసిల్ల పట్టణంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మంచి శ్రీనివాస్ లు మాట్లాడుతూ చేనేత రంగానికి బడ్జెట్లో కేటాయింపులు తగ్గించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ఉపాధి లేక రోడ్డున పడ్డ కార్మికులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

– కెసిఆర్ ఉపాధి కల్పిస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డున పడేస్తోంది రైతన్నల తర్వాత సమాజంలో నేతన్నలే ముఖ్యమని గుర్తించిన వ్యక్తి మాజీ సీఎం కేసీఆర్ అని కొనియాడిన బిఆర్ఎస్ నాయకులు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేనేత రంగానికి ఏకంగా 1200 కోట్ల బడ్జెట్ కేటాయించి ఉపాధి కల్పిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బడ్జెట్‌ను కేవలం 258 కోట్లకు కుదించి నేతన్నలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. తాము ఏడాదంతా పని కల్పిస్తే, ప్రస్తుత ప్రభుత్వం పని కల్పించడంలో విఫలమై,



సిరిసిల్లలోని కార్మికులను రోడ్డున పడేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తాము గత ప్రభుత్వం కంటే ఎక్కువగా నేత కార్మికులకు పని కల్పిస్తామని, 365 రోజులు నేతన్నలకు పని కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గత సంవత్సరం చేనేత రంగానికి 378 కోట్లు కేటాయించిన కాంగ్రెస్ ప్రస్తుతం 258 కోట్లే కేటాయిస్తూ చేనేత రంగంలోని ఏ పథకాలకు కోత పెడుతుందో స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

–పాతాళానికి పడిపోయిన కార్మికుల కూలి సిరిసిల్ల పట్టణంలో చేనేత కార్మికుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో కార్మికులకు మీటరుకు 2 రూపాయలు ఉన్న కూలిని 5కి పెంచి, నెలకు 8 వేలు సంపాదించే కార్మికుడి ఆదాయాన్ని 16 వేల నుంచి, 20 వేలకు పెంచిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కానీ నేడు ఉపాధి లేక ఆసాములు సైతం కార్మికులకు పని కల్పించలేని దుస్థితి నెలకొందన్నారు. గతంలో రాజీవ్ విద్యా మిషన్ కోసం సప్లై చేసే షూటింగ్ క్లాత్ మీటరుకు 86 రూపాయలు ఉన్న ధరను ఇప్పుడు 62కి తగ్గించారని, షర్టింగు క్లాత్ మీటర్కు 54 రూపాయలు ఉన్న ధర ను 32 రూపాయలకు తగ్గించి నేత కార్మికులకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఉపాధి కల్పిస్తామని గొప్పలు చెప్పిన స్థానిక కాంగ్రెస్ నాయకులు దీనికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

–హైదరాబాద్ స్థాయిలో మహా ధర్నాలు చేనేత కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరికి నిరసనగా రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. వెంటనే నేతన్నలకు తగిన బడ్జెట్ కేటాయించి వారిని ఆదుకోకపోతే, సీపీఐ, సీపీఎం తదితర పార్టీలతో కలిసి హైదరాబాద్ స్థాయిలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని, పద్మశాలీలకు, నేతన్నలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, గెంట్యాల శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు బొల్లి రామ్మోహన్, మ్యాన రవి, దార్ణం లక్ష్మీనారాయణ, పార్టీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

## అన్న జ్ఞాపకానికి తమ్ముడు సేవా కానుక...

**- ఓల్లెపు దేవయ్య జ్ఞాపకార్థం చలివేంద్రాల సేవా ధార..**

**- నీటి దినోత్సవాన చల్లని సేవ... దేవయ్యకు నివాళి..**

**- మండల కేంద్రంలో దాహార్తి నివారణకు చలివేంద్రాలు..**

**- వేసవిలో చల్లని నీరు... దేవయ్య స్మృతికి సత్కారం..**

**సూర్య,ముస్తాబాద్**




ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఓల్లెపు దేవయ్య జ్ఞాపకార్థం ఆయన తమ్ముడు ఓల్లెపు చెంద్రం ఆధ్వ ర్యంలో రెండు చలివేంద్రా లను ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ చలివేంద్రాల ద్వారా రహదారులపై ప్రయాణించే వారు,కార్మికులు,స్థానిక ప్రజలు దాహం తీర్చుకోవడానికి సౌకర్యం కల్పించబడింది.ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రముఖులు,నాయకులు ప్రశంసిస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఓల్లెపు చెంద్రం మాట్లాడు తూ...తన అన్నయ్య జ్ఞాపకార్థంగా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని, భవిష్య త్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని తెలిపారు.సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లా బాల్రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూంపెల్లి సురేందర్ రావు,డాక్టర్ ఎర్రవెల్లి చంద్రశేఖర్,మండల వడ్డెర సంఘం ఉపాధ్యక్షుడు సుర నర్సయ్యా,టౌన్ అధ్యక్షుడు పెద్ది రంగయ్య,మండల యూత్ అధ్యక్షుడు ఓల్లెపు దేవరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు హాజరయ్యారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**- మండల కేంద్రంలో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ**

**- ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ , డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్**

**సూర్య గంభీరావుపేట**

మహిళలను అన్ని రంగాల్లో ముందుంచాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజాపాలనకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.. ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తో కలిసి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడపడానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని అన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ స్వగ్రామం గంబిరావుపేట గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయింపు చేయిస్తున్నారని అన్నారు. మండల కేంద్రంలో మూడు మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నిధులు విడుదలైన సమాఖ్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లుగారి పద్మ –నర్సయ్య గౌడ్, ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు రాజానర్స్, స్వామి, కృష్ణ, నరేష్, శ్రీమతి,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు హమీద్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సాహెబ్, సిరిసిల్ల బ్లాక్ అధ్యక్షులు సూర దేవరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు చుక్క రాజశేఖర్, పలువురు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులుమహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## నీరు లేక ఎండిపోతున్న మొక్కలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండలం లక్ష్మీపూర్ లోని పల్లె ప్రకృతి వనంలో నీళ్లు సరిగా లేక మొక్కలు ఎండిపోతు న్నాయి. నీళ్లు సమయానికి పోయక పోవడంతో పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు ఎండిపోతున్నాయని గ్రామస్తులు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి మొక్కలకు నీరు పోయించాలని కోరారు. ఇదివరకే సగం మొక్కలు ఎండిపోయాయని నీరు పోయకపోతే మొత్తం మొక్కలు ఎండిపోతాయని గ్రామస్తులు అన్నారు.

## బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్

**సూర్య బోయినపల్లి..**



రాష్ట్ర బడ్జెట్‌పై చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు,శుక్రవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా కేటాయింపులు చేపట్టినట్లు ఆయన తెలిపారు,ఉపాధి అవకాశాల పెంపు,మౌలిక సదుపాయాల అభివృద్ధి,6 గ్యారంటీల అమలు,విద్య మరియు ఆరోగ్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చిందన్నారు,అలాగే ప్రతి కుటుంబానికి జీవిత భీమా పాలసీ పథకం ప్రవేశపెట్టడం ద్వారా పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు, ప్రజాపాలనలో ప్రతి ఒక్కరికీ సుపరిపాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,ఆ లక్ష్యానికి అనుగుణంగా ఈ బడ్జెట్ రూపొందించబడిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

## రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలు

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాల్లో భాగంగా 4వ రోజు పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా శ్రీ సీతారాముల స్వామివారికి పంచోపనిషత్తు విధానంలో అభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీ రామచంద్ర స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అలాగే శ్రీ రాజరాజేశ్వర స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామ నవరాత్రి సందర్భంగా ఆలయ అర్చకులు రామాయణ పారాయణం, శ్రీరామ గీత, ఆధ్యాత్మిక రామాయణ పారాయణాలను ఏకాంతంగా నిర్వహించారు. సాయంత్రం 4:30 గంటలకు శంకరమఠంలో రామాయణ ప్రవచనం నిర్వహించినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ఏకాంత పూజలు నిర్వహించి దేవస్థానం మరింత అభివృద్ధి చెందాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఘనంగా శాలివాహన జయంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్ర ంలో శాలివాహన కుల ఆరా ధ్య దైవం శాలివాహన చక్రవర్తి జయంతిని ఆదివా రం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ...ప్రపంచ రాజకీయ చరిత్రలో చక్రవర్తులు, రాజులు, ప్రధాన మంత్రుల జయంతులు, వర్ధంతులు నిర్వహించుకుంటున్నప్పటికీ, శక పురుషుడిగా ప్రత్యేక గుర్తింపు శాలివాహనుడికే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు పర్శరాములు, సర్పంచ్ కాశీరాం,సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి,నాయకులు వంగపల్లి శ్రీనివాస్, వంగపల్లి రామ్ మనోహర్, గుమ్మడిదారి దుర్గయ్య, కనకయ్య, భిక్కనూరి సత్తయ్య, నారాయణ, ఇద్దగిరి కిషన్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

సోమవారం 23 మార్చి 2026

# వీణవంక మండలంలో ఆగని దొంగతనాల పరంపర

## - భయంలో ప్రజలు... - పోలీసులకు సవాలుగా మారిన దొంగలు...

సూర్య, వీణవంక

వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో గత కొంత కాలంగా జరుగుతున్న వరుస దొంగతనాలు స్థానిక ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నాయి. కనపర్తి, దేశాయిపల్లి, బేతిగల్, వల్భాపూర్, నర్సింగాపూర్, శ్రీరాములపేట, కొండపాక గ్రామాలను లక్ష్యంగా చేసుకున్న దొంగలు యథేచ్ఛగా తమ పని కానిచ్చేస్తున్నారు.

**- ప్రధాన సమస్యలు...**

గ్రామాల్లో నిఘా నేత్రాలు (సిసి కెమెరాల) లేకపోవడమే దొంగలకు వరంగా మారింది. టెక్నాలజీ సాయం లేకపోవడంతో నిందితులను గుర్తించడం పోలీసులకు కష్టతరమవుతోంది. వరుసగా దొంగతనాలు జరుగుతున్నా, ఇప్పటి వరకు ఒక్క కేసును కూడా పోలీసులు ఛేదించకపోవడంపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దొంగలు విరుచుకుపడుతుండటంతో, ప్రజలు తమ ప్రాణ, ఆస్తి రక్షణపై ఆందోళన చెందుతున్నారు.





దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు కేవలం విచారణకే పరిమిత మవుతున్నారు తప్ప, నిందితులను పట్టుకో వడంలో విఫలమ వుతున్నారని, ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గస్తీ పెంచాలని, దొంగలను పట్టుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వీణవంక మండలంలోని కొండపాక గ్రామంలో పెద్దమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శనివారం రాత్రి దొంగలు పడ్డారు. అర్థతులం బంగారం, వెండి కండ్లు, 18 వేల రూపాయల రూపాయలు ఎత్తుకెళ్లడం జరిగింది. సుమారు దాని విలువ అందాదా 80,000 రూపాయలు, అలాగే విలువ గల బంగారాన్ని ఎత్తుకపోవడం, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ముక్కుపుడక ఎత్తుక వెళ్ళారని, పూర్తి వివరాలు సేకరించి దొంగలను పట్టుకునేందుకు సర్వ ప్రయత్నాలు చేస్తున్నామని వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటరెడ్డి, కానిస్టేబుల్ కోమల్ రెడ్డి పాల్గొన్నారు

## నేడు డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ గ్రామస్తుల దీక్ష

### - సర్పంచ్ రామారావు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణ శివారులో సిర్సపల్లి - గణేష్ నగర్ ల మధ్య ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ఏర్పాటును నిరసిస్తూ ఈనెల 23వ తేది సోమవారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గ్రామస్తులతో నిరసన దీక్ష చేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు అన్నారు. ఆదివారం ఆయన గ్రామస్తులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ మూలంగా ముఖ్యంగా సిర్సపల్లి గ్రామం తీవ్రంగా నష్టపోతుందని, మా గ్రామం తో పాటు సింగాపూర్, రంగాపూర్, తుమ్మనపల్లి, మాందాడి పల్లి, హుజురాబాద్, రాంపూర్ గ్రామాలకు మొదట నష్టం జరుగుతుందని, తర్వాత 15 కిలోమీటర్ల వరకు దీని ప్రభావం ఉంటుందన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు, ఎంపి బండి సంజయ్ కుమార్, ఇతర పార్టీల ముఖ్య నాయకులు ప్రజల ఆరోగ్యానికి నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ విషయంలో స్పందించి అడ్డుకోవాలని అన్నారు. 500 మంది గ్రామస్తులతో హుజురాబాద్ పట్టణంలో నిర్వహించే నిరసన దీక్షను ప్రజాసంఘాల నాయకులు, మేధావులు, రాజకీయాలకతీతంగా మద్దతు పలికి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో నాయకులు విజయ్ కుమార్, వెంకట్ రెడ్డి, హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు అండగా కొమ్మిడి రాకేశ్ రెడ్డి

### - బేతిగల్ యువతకు క్రికెట్ జెర్సీల పంపిణీ

సూర్య వీణవంక

గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి, వారిని ప్రోత్సహించాలనే సంకల్పంతో నర్సింగాపూర్ గ్రామానికి చెందిన అతిథి బిల్డర్ అధినేత కొమ్మిడి రాకేశ్ రెడ్డి అభినందనీయమైన చొరవ తీసుకున్నారు. వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన యువ క్రికెటర్లకు ఆయన సొంత ఖర్చుతో క్రీడా దుస్తులను (జెర్సీలను) అందజేశారు. బేతిగల్ యువ క్రీడాకారుల అభ్యర్థన మేరకు, సీనియర్ జర్నలిస్ట్ పాపారావు ఈ విషయాన్ని రాకేశ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. క్రీడాకారుల అవసరాన్ని గుర్తించిన ఆయన, ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే జెర్సీలను ఏర్పాటు చేశారు. ఆదివారం బేతిగల్ క్రీడా మైదానంలో గ్రామస్తుల సమక్షంలో క్రీడాకారులందరికీ ఈ జెర్సీలను పంపిణీ చేశారు. తమకు అండగా నిలిచి, క్రీడల పట్ల మక్కువ పెంచేలా సహకరించిన కొమ్మిడి రాకేశ్ రెడ్డికి బేతిగల్ క్రీడాకారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించినప్పుడే గ్రామానికి, మండలానికి మంచి పేరు వస్తుంది, అటువంటి క్రీడాకారులను ప్రోత్సహించడం నా బాధ్యతగా భావిస్తున్నానని ఈ సందర్భంగా కొమ్మిడి రాకేశ్ రెడ్డి పేర్కొన్నారు.




## 24న సేవ్ సింగరేణి పోరు జాతరను విజయవంతం చేయాలి

### - ఆర్జీ-3 ఏఐటీయుసి కార్యదర్శి ఎం.ఆర్.సి.రెడ్డి

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 24వ తేదీన సెంటినరీ కాలనీ తెలంగాణ చౌరస్తా లో సాయంత్రం 05.30 గంటలకు నిర్వహించే సేవ్ సింగరేణి పోరు జాతర లో కార్మికులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని ఆర్జీ-3 ఏఐటీయుసి కార్యదర్శి మందల రామచంద్ర రెడ్డి(ఎం.ఆర్.సి.రెడ్డి) పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి సింగరేణికి రావాల్సిన రూ.50 వేల కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని, కొత్త గనులను ప్రారంభించాలని, ఏసీబీ విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును వెంటనే నిర్వహించా లని,మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య పరిష్కారం చేయాలని, సొంత ఇంటి పథకం అమలు చేయాలని,కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని,పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యమే చెల్లించాలని, స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఒప్పుకున్న డిమాండ్లను అమలు చేయాలని, క్లర్క్ పోస్టులకు కోర్టు కేసుతో సంబంధం లేకుండా వెంటనే పరీక్షలు నిర్వహించాలని, పెండింగ్ లో ఉన్న 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని, డిస్మిస్ అయిన కార్మికులకు ఒకసారి అవకాశం కల్పించాలని, సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## వరుస మరణాల భయం

### - ఖాళీ అయిన గంద్రపల్లి గ్రామం..!

సూర్య, జమ్మికుంట రూరల్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని గంద్రపల్లి గ్రామంలో వింత పరిస్థితి నెలకొంది. ఊరికి ఏదో 'కీడు' సోకిందన్న భయంతో గ్రామస్తులందరూ సామూహికంగా ఊరిని విడిచి వెళ్లారు. గత రెండు నెలలుగా గ్రామంలో చోటుచేసుకుంటున్న వరుస మరణాలే ఇందుకు ప్రధాన కారణం. ?గ్రామస్తుల కథనం ప్రకారం... గత 60 రోజుల్లో సుమారు 25 మంది మృతి చెందారు. ఒకరి దశదిన కర్మలు ముగియకముందే మరొకరు చనిపోతుండటంతో ఊరి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ వరుస మరణాల వెనుక ఏదో అరిష్టం ఉందని భావించిన గ్రామస్తులు, పరిష్కారం కోసం పండితులను ఆశ్రయించారు. పండితుల సూచనతో 'కీడు వంటలు' ?గ్రామానికి పట్టిన పీడ వదలాలంటే 'కీడు వంటలు' చేయాలని సిద్ధాంతులు సూచించడంతో, గ్రామస్తులందరూ ఇళ్లకు తాళాలు వేసి ఊరి బయటకు వెళ్లారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి వరకు పొలాల్లోనే వంటలు చేసుకుని, అక్కడే సమయం గడిపి తిరిగి గ్రామానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు. గంద్రపల్లి వీధులన్ని జనసంచారం లేక వెలవెలబోయాయి. ఆధునిక కాలంలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం సామాజిక విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అధికారులు స్పందించి గ్రామస్తులకు ధైర్యం చెప్పాల్సిన అవసరం ఉంది.

## కార్మికుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు శ్రమ దోపిడి

### - సిఐటియు

సూర్య, హుజురాబాద్



గత కొన్ని సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచకుండా ప్రభుత్వాలు శ్రమ దోపిడి చేస్తున్నాయని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో సిఐటియు కార్యాలయంలో సంఘ సభ్యులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినట్టుగా పంచాయతీ కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందన్నారు. కానీ కార్మికులకు ఇచ్చిన హామీని ఇప్పటికి రెండు సంవత్సరాల కాలం పూర్తయినా ప్రభుత్వం పంచాయతీ కార్మికుల యొక్క ఏ ఒక్క సమస్యను నెరవేర్చకుండా, పంచాయతీలే, పాలకవర్గాలే వేతనాలు చెల్లించాలని అన్నారు. మూడు నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం సర్క్యులర్ ఇచ్చి, చెప్పినప్పటికి, కొన్ని గ్రామపంచాయతీలో రెండు నెలలు, ఒక నెల మాత్రమే చెల్లించాలని, ఏదో అక్కడక్కడ మొక్కుబడిగా మాత్రమే పెద్ద గ్రామపంచాయతీలలో మూడు నెలల జీతాలు చెల్లించారని, మిగతా వారు వివిధ కారణాలు చెబుతూ ప్రభుత్వం నుండి జీతాలు చెల్లించాలని, బడ్జెట్ సరిపోతలేదని, కార్మికులు గట్టిగా నిలదీసి అడుగుతే వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాచర్ల మల్లేశం, రవీందర్ రావు, కాష్పాక శంకర్, వడ్లూరి లక్ష్మీనారాయణ, ఆకునూరి సుధాకర్, చొప్పదండి బిక్షపతి, శనిగరపు కొమురయ్య, కొయ్యడ సమ్మయ్య, మొలుగురి ప్రేమ్ కుమార్, బండ కవిత, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య పాల్గొన్నారు.

## చొప్పదండి జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో పోలీస్ వర్సెస్ పాత్రికేయుల స్నేహ పూర్వక క్రికెట్ పోటీ

### - యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

### - క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

సూర్య చొప్పదండి



యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో నడిచి బావి భారత పౌరులు ఎదగాలని చొప్పదండి సీఐ ప్రదీప్ కుమార్, ఎస్సై నరేష్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో చొప్పదండి పోలీస్ వర్సెస్ పాత్రికేయుల స్నేహపూర్వక క్రికెట్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో పాత్రికేయులు గెలుపొందారు. గెలుపొందిన పాత్రికేయుల టీంకు కు సిఐ ప్రదీప్ కుమార్,ఎస్ఐ నరేష్ రెడ్డిలు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక వ్యాయామం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా క్రీడలపై దృష్టి పెట్టి క్రీడలలో రాణించాలని ఆకాంక్షించారు.క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో మానసిక ప్రశాంత కలుగుతుందని విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడిని ఎదుర్కొనే పోలీసులు, పాత్రికేయులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ప్రశాంత పొందుతారని పేర్కొన్నారు అనంతరం పాత్రికేయులు సీఐ, ఎస్ఐ,లను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య,, కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, కనుమల్ల రాజశేఖర్, ఒలగొత్తుల సురేష్, నాయకులు వడ్లూరి శ్రీనివాస్, పెరుమండ్ల గంగయ్య, ముద్దని తిరుపతి, కొట్టే అశోక్, మరిమంత రాజు రెడ్డి, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## రామకృష్ణాపూర్ శివారులో ఇసుక మాఫియా పై మెరుపు దాడి

### - 4 ట్రాక్టర్ల సీజ్

సూర్య, వీణవంక

వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ శివారులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఆదివారం తెల్లవారుజామున సుమారు 5.30 గంటల ప్రాంతంలో ఎస్ఐ తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... పట్టుబడ్డ వారిలో కోర్కల్ గ్రామానికి చెందిన రవణవేనా అనిల్, ఎల్కపెల్లి అరవింద్, రాచపెల్లి సంపత్ (ఓనర్: రాచపెల్లి పద్మ)తో పాటు కొండపాక గ్రామానికి చెందిన కోలుగూరి రఘు ఉన్నారు. వీరంతా తమ ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిరుపతి తెలిపారు. అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్న నాలుగు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.

# క్రీడాకారులకు ట్రాక్ షూట్లు అందజేత

## - ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం - డా. డి రఘురామన్

**సూర్య కరీంనగర్**

వారంతా ఏలాంటి క్రీడా నేపథ్యం లేని కుటుంబం నుండి వచ్చిన మెరికల్లాంటి హ్యాండ్ బాల్ క్రీడాకారులు. నిత్య శిక్షణతో రాష్ట్ర జాతీయ స్థాయి పతకాలు పండిస్తున్న ఈ మట్టిలోని మాణిక్యాల వివరాలను విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు బెజ్జంకి రాజగోపాల్ ద్వారా తెలుసుకున్న కరీంనగర్లో ని బోయవాడకు చెందిన దారం సుశీల ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ దారం రఘురామన్ వారిని వారి ట్రస్టు ద్వారా ఇతోధికంగా ప్రోత్సహించాలనుకున్నారు. వీరి వివరాలను తెలుసుకున్న సత్వరమే వారికి ట్రాక్ సూట్లను అందజేయడం విశేషం. వివరాల్లోకి వెళితే ఉమ్మడి జిల్లాలోని గుల్లకోట గ్రామం హ్యాండ్ బాల్ క్రీడకు ప్రసిద్ధి. ఇక్కడ పని చేసిన



వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ శిక్షణలో ప్రతివావంతులైన క్రీడాకారులు ఎందరో వెలుగులోకి వచ్చారు. ఈ నేపథ్యంలో ఈ విద్యా సంవత్సరంలో ఈ గ్రామం నుండి రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను ఆదివారం తన క్లినిక్ లో ట్రాక్ షూట్ తో పాటు పర్సనల్ కిట్ అందజేసి డాక్టర్ రఘురామన్ అభినందించారు. వీరిలో జి.విష్ణు వర్ధన్ ఎస్జీఎఫ్ అండర్-17లో జాతీయస్థాయిలో బంగారు పతకంతోపాటు ఎస్జీఎఫ్ అండర్-19 జాతీయ ఛాంపియన్‌షిప్ (గుజరాత్)లో పాల్గొన్నాడు. అరవింద్ ఉత్తరప్రదేశ్‌లో జూనియర్ నేషనల్స్. గుజరాత్ లో జరిగిన ఎస్జీఎఫ్ అండర్-19 జాతీయ ఛాంపియన్‌షిప్ లో పాల్గొన్నాడు . వి.అఖిల అండర్-19 నేషనల్ ఛాంపియన్‌షిప్ హిమాచల్ ప్రదేశ్, జె. తిర్షా ,గుజరాత్‌లో ఎస్జీఎఫ్ అండర్ 17 నేషనల్స్,రాజస్థాన్‌లోని జరిగిన జూనియర్ నేషనల్స్ లో పాల్గొంది. బి. శ్రీజ ఎస్జీఎఫ్ అండర్-19 హిమాచల్ ప్రదేశ్ జరిగిన నేషనల్ పాల్గొంది. జె.అక్షయ బెంగళూరులో జరిగిన జూనియర్ నేషనల్స్ లో పాల్గొన్నారు. భవిష్యత్తులో మరింత మెరుగ్గా రాణించాలని ఈ సందర్భంగా డాక్టర్ రఘురామన్ ఆకాంక్షించారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**,సూర్య కొత్తపల్లి, కరీంనగర్ రూరల్**



పోలీసుల గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన బర్రె సతీష్ అనునతడు తన యజమాని అయిన చిగురీ సుధాకర్ ఆదేశాల మేరకు అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా మొగ్దుంపూర్ గ్రామం వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు అట్టి ట్రాక్టర్లు సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి చర్య నిమిత్తం కోర్టుకు పంపారు.ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

## జల సంరక్షణ కోసం నడుంబిగించాలి

### - మేయర్ కొలగాని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**



ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జల సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు. సమితి అధ్యక్షుడు తోట లక్ష్మణరావు భూగర్భ జలాల పెంపుకు వాటర్ షెడ్, ఇంకుడు గుంతలు అవసరమని తెలిపారు. సర్వోదయ అధ్యక్షుడు పెద్ది లక్ష్మీనారాయణ కలుషిత నీటి వల్ల ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వంగల పవన్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య - మానకొండూర్ :**

మండలంలోని వెల్ది గ్రామంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) పథకంలో భాగంగా మంజూరైన రూ.10 లక్షల నిధుల రూపాయలతో గ్రామంలో రంగపేటకు వెళ్లే దారి నుండి సొసైటీ గోదాం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ పెంచాల కిషన్ రావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం ఎన్నికైన అనంతరం మొదటి సారి గ్రామ అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్డును నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని సర్పంచ్ కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రుద్రవరం సాయికుమార్, వార్డు సభ్యులు జోష్ణ,రాజశేఖర్, స్వరూప,నాయకులు ననుముల బాబురావు, నూతి శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ శ్రీ భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు

**సూర్య కరీంనగర్**

సర్వ వైదిక సంస్థానం వ్యవస్థాపకులు స్వర్గీయ శ్రీ శ్రీ భాష్యం విజయసారథి మెమోరియల్ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై అవార్డు గ్రహీత ప్రభాకర్ శర్మను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఘనంగా సన్మానించినారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ లో గల యజ్ఞ వరాహ స్వామి ఆలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ హాజరయ్యారు. మొదటగా వరాహ స్వామిని దర్శించుకుని.. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ శ్రీ భాష్యం విజయ సారథి సంస్కృతంలో రాసిన సుమారు 100 పుస్తకాలను సంస్కృతంలో ఒకే పుస్తక రూపంలో ముద్రించారు. ఈ పుస్తకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ... నాకు రాజకీయ బిక్షను ప్రసాదించిన ఒక గొప్ప మహా ఆధ్యాత్మికవేత్త భాష్యం విజయసారధి అని.. వారి ఆశీస్సులతో పాటు యజ్ఞ వరాహ స్వామిచల్లని చూపుతో ఓటమెరుగకుండా ఇప్పటివరకు నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచానని.... ఇప్పటికీ ఎప్పటికీ వారి ఆశీర్వాదం తనకు ఉంటుందని నమ్మకం వ్యక్తం చేశారు. వారు బతికుండగా.. ఎల్లప్పుడూ యజ్ఞ వరహక్షేత్రం అభివృద్ధి మాత్రమే కోరుకునే వారని గుర్తు చేసుకున్నారు. ఈ ఆలయానికి చేరుకునే మార్గాన్ని శ్రీ భాష్యం విజయసారథి మార్గ్ గా నామకరణం తన చేతుల మీదుగా నామకరణం చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అదేవిధంగా నగరంలోని శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల యందు నిర్మించే కళా వేదిక ముందు వారి విగ్రహం ఏర్పాటు చేసేందుకు.. కృషి చేస్తామన్నారు. వారి పేరు మీద. మెమోరియల్ అవార్డు తీసుకుంటున్న ప్రభాకర్ శర్మ గారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో పాటు.. బారాస నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, యజ్ఞవరహా స్వామి ఆలయ అర్చకులు. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనుని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి

**సూర్య కరీంనగర్**



తెలంగాణ కుమ్మర సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శాలివాహన జయంతి వేడుకలు నిర్వహించారు. రాష్ట్ర కోశాధికారి నమిలకొండ ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొని శాలివాహనుని జీవిత చరిత్రను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి నాంపెల్లి శంకర్ యువత శాలివాహనుని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొరేపు లక్ష్మయ్య శాలివాహన జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ధరణేధర్, శ్రీనివాస్, మల్లేష్, సదానందం మరియు కుల బాంధవులు పాల్గొన్నారు.

## కార్యకర్తల విస్తరణ బిజెపి పార్టీ లక్ష్యం

**సూర్య జమ్మికుంట**



రాష్ట్రవ్యాప్తంగా బిజెపి కార్యకర్తల విస్తరణ లక్ష్యమని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగారు రాజేంద్రప్రసాద్‌లు అన్నారు జమ్మికుంట ఇల్లంతకుంట మండల ప్రశిక్షణ శిబిరంలో ముఖ్య కార్యకర్తలు పాల్గొన్న ఈ శిబిరంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో బిజెపి పార్టీ అతిపెద్ద పార్టీగా ఏర్పడి క్రమశిక్షణ దేశభక్తితో గ్రామస్థాయిలో పనిచేస్తున్నటువంటి కార్యకర్తలకు పండిట్ దీన్ దయాల్ ఆశయాల మేరకు నరేంద్ర మోడీ కృషితో పథకాలు చిట్టచివరి ప్రజలకు చేరుతున్నాయని చేరే విధంగా మనందరం ప్రయత్నం చేయాలని అప్పుడే దేశంలో పేదరికం పోతుందని వారు అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో ప్రతి గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వాటిని కూడా ప్రజలకు తెలియజేసే విధంగా పనిచేయాలని అలాంటప్పుడే బిజెపి కార్యకర్తలుగా మనం ప్రజల్లో నిలుస్తామని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిందని బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకు అంతుచిక్కనివిదంగా ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వారి మంత్రులకే అర్థం కాని పరిస్థితిలో ఉందని ప్రవీణ్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో రంగు భాస్కరాచారి, ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి, పుప్పాల రఘు, ఆకుల రాజేందర్, కనుమల గణపతి, మండల అధ్యక్షులు కొలకాని రాజు, బైరెడ్డి వెంకటరమణారెడ్డి , సర్పంచులు పుప్పాల రాజారాం, కావడి కుమార్ , మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ , మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్ కుమార్ మరియు ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లు , బిజెపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు విడుదల

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి మండలంలోని రైతు వేదికలో గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6,000 విడుదల చేసే కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ద్వారా వీక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి గారు, సహాయ వ్యవసాయ సంచాలకులు రణధీర్ గారు, మండల వ్యవసాయ అధికారి సంతోష్ కుమార్ ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కలిగించే పంటగా ఉండి, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతో రైతులు దీనిని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థాపనతో స్థానికంగా పండించే పంటలకు మార్కెట్ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, రైతులకు సరైన ధరలు లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా పథకం కింద ఎకరానికి రూ. 6,000 ఆర్థిక సహాయం రైతులకు సాగు ఖర్చులను తగ్గించడంలో ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని, ఈ పథకం రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా రైతుల్లో ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరిగి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రోత్సహించాలని కోరారు.

## టీపీటీఎఫ్ చేపట్టిన నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

**సూర్య కరీంనగర్**



విద్యారంగానికి 20 శాతం బడ్జెట్ కేటాయించాలని, రిటైర్డ్ ఉపాధ్యాయుల పెన్షన్ ప్రయోజనాలను ఏక మొత్తం లో చెల్లించాలని, పీ.ఆర్.సి. నివెంటనే అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు, డిఏలను వెంటనే చెల్లించాలని, విద్యాశాఖలో కాంట్రాక్ట్ విధానన్ని రద్దు చేయాలని, కేజీ బీవీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తేదీ 24/3/2026 మంగళవారం నాడు సాయంత్రం నాలుగు గంటలకు చేపట్టిన నిరసన ప్రదర్శనను కరీంనగర్ జిల్లా టి పి టి ఎఫ్ జిల్లా కార్యవర్గం, సభ్యులు, వివిధ ఉపాధ్యాయులు , విద్యాభిమానులు పాల్గొని అట్టి నిరసనను విజయవంతం చేయాల్సిందిగా టిపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్ర రెడ్డి, వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్స్ అర్కాల శ్రీనివాస్, జానకిదేవీలు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

# శాతవాహన యూనివర్శిటీ ప్రైవేట్ డిగ్రీ పీజీ యాజమాన్య సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శుల ఎంపిక

**సూర్య కరీంనగర్ టౌన్**

ఈరోజు ఆదివారం కరీంనగర్ లోని స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన శాతవాహన యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం సాధారణ కార్యవర్గ సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి లను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గుగ్గిళ్ల జగన్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గోవిందవరం కృష్ణ, కోశాధికారిగా సశీగోజు అంజయ్య లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను యాజమాన్య




సంఘం సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తామని, కళాశాలలకు ఉన్న యూనివర్సిటీ కి సంబంధించిన సమస్యలు, ఫీజు బకాయిల సమస్యలను , ఇతరత్రా సమస్యల సాధనకు ముందుంటామని తెలిపారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్లుగా డబ్బెట రవీందర్ ఊట్కూరి రవీందర్ రెడ్డి, వశీగపల్లి సతీష్ వ్యవహరించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం ప్రధాన కార్యదర్శి యాదా రామకృష్ణ, అపూర్వ వేణు, రాజేందర్, జితేందర్ రావు, రామ్మోహన్, శ్రీనివాస్, ఇలియాస్, ఇంద్రసేనా రెడ్డి, తదితర యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

# హరీష్ రావు కృషితోనే ఆయిల్ ఫామ్ కర్మాగారం

**సూర్య హుజురాబాద్**



సిద్దిపేట్ జిల్లా నర్మెట్టలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్న ఆయిల్ ఫామ్ మాజీ మంత్రి హరీష్ రావు కృషి వల్లే నిర్మాణం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గత ప్రభుత్వ హయాంలో రైతుల ప్రయోజనాల కోసం మాజీ మంత్రి హరీష్ రావు కృషి ఫలితంగా ఏర్పాటైన ఆయిల్ ఫామ్ ఏర్పాటయిందని అన్నారు. సిద్దిపేట జిల్లాతో పాటు పరిసర జిల్లాల రైతులకు ఉపయోగపడే విధంగా 300 కోట్లతో మాజీ సిఎం కేసీఆర్ మంజూరు చేయగా ఏర్పాటయిందని అన్నారు. కానీ ఆ కర్మాగారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తూ కర్మాగారం ఏర్పాటు కోసం కృషి చేసిన హరీష్ రావు ఫోటోను ఫ్లెక్సీ పై మరిచిపోవడం దారుణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మందికి పుట్టిన బిడ్డను మన బిడ్డ అని ముద్దాడినట్లు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఫామాయిల్ మొక్కలను పెంచేందుకు రైతులు ముందుకు రాకపోవడంతో స్వయంగా వారి వద్దకు వెళ్లి నేనున్నా నంటూ హామీ ఇచ్చి ఫామాయిల్ సాగును చేయించారని అన్నారు. పేద ప్రజల ఇండ్లు కూలగొట్టడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమా అని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూలగొట్టడం, చెడగొట్టడం తప్ప నిర్మాణాలు గానీ, ఆవిష్కరణలు గానీ చేసే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే హామీలు నెరవేరుస్తామని డబ్బాలు కొట్టిన ఈ చేతగాని ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచిన అమలు చేయడం లేదని తెలిపారు.

# వీణవంకలో ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

**సూర్య వీణవంక**

వీణవంక మండల కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు కేక్ కట్ చేసి, మహానుభావుడైన శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ?ఈ సందర్భంగా కుమ్మరి శాలివాహన సంఘం మండల అధ్యక్షుడు మందారపు నరేష్ మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి మన కుమ్మరి కుటుంబంలో జన్మించడం మనందరికి గర్వకారణమని, అది మన అదృష్టమని కొనియాడారు. భారతీయ చరిత్రలో గొప్ప రాజుగా పేరుగాంచిన గౌతమిపుత్ర శాతకర్ణి (శాలివాహనుడు), శాతవాహన వంశ కీర్తిని దశదిశలా చాటారని గుర్తుచేశారు. ఆయన పరిపాలనలో దేశం శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లిందని, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సాగిన ఆయన పాలన నేటికి ఆదర్శనీయమని పేర్కొన్నారు. ?శాలివాహన చక్రవర్తి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించి, ప్రభుత్వ పరంగా నిర్వహించాలని వీణవంక మండల శాలివాహన సంఘం తరపున ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ?ఈ కార్యక్రమంలో ?అధ్యక్షులు మందారపు నరేష్, ?ఉపాధ్యక్షులు కొలిశెట్టి మొండయ్య, ?సభ్యులు నల్లవెల్లి సంపత్, తాటికంటి తిరుపతి, చిలువేరు విజయ్, ఆవునూరి శ్రీనివాస్, నల్లవెల్లి నవీన్, నల్లవెల్లి శంకరయ్య, కుమారస్వామి, తిరుపతి, వీణవంక 7వ వార్డు మెంబర్ ఘున్ముకుల అనిల్, పెద్ద సంఖ్యలో కుమ్మరి కుల బంధువులు పాల్గొన్నారు.





# నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన ఐఏఎస్ నరహరి

**సూర్య వీణవంక**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్నతమైన ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికి, తన జన్మభూమిపై మమకారంతో ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అందిస్తున్న సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి. తాజాగా కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. కొత్తగట్టు సదానందం మంగలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఆయన కుమార్తె అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ విషయం తెలుసుకున్న నరహరి, ఆలయ ఫౌండేషన్ ద్వారా ఆ కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ?గత పదేళ్లుగా ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో ఆలయ ఫౌండేషన్ విస్తృత సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. వికలాంగులకు జైపూర్ ఫుట్, వయోవృద్ధులకు వీల్ చైర్ల పంపిణీ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు, నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు, తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిరంతరం రక్తదాన శిబిరాల ఏర్పాటు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద విద్యార్థులకు చదువు కోసం ఆర్థిక తోడ్పాటును అందించారు. ?ఈ సేవా కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ గాదె గుణసాగర్ నేత, శివాలయం గుడి చైర్మన్ పల్లెబోయిన రాజ్ కుమార్ యాదవ్, అందె కుమార్, జీడి వెంకటస్వామి, మారముల్ల సోను, బూర ప్రభాకర్ తదితరులు పాల్గొని నరహరి సేవా గుణాన్ని కొనియాడారు.

# రవీందర్ మాతృమూర్తి మృతి పట్ల డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ సంతాపం

**సూర్య వీణవంక**

సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ మాజీ చైర్మన్ పిట్టి రవీందర్ మాతృమూర్తి ఇటీవల కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండ ప్రకాష్ ఆదివారం రవీందర్ నివాసాన్ని సందర్శించారు. ఆయన మాతృమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని ఆయన కోరారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు పింగిలి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కోమల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాయిశెట్టి లతా శ్రీనివాస్, వార్డు సభ్యులు నీల శ్రీకాంత్, సమిల్ల ప్రశాంత్, భోగం అనిల్, దాసారపు రాధాకృష్ణ, సంపత్, నీల పున్నం, సారయ్య తదితరులు హాజరై సంతాపం ప్రకటించారు.



# నీటి వనరులను జాగ్రత్తగా వాడుకోవాలి

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ;**

**సూర్య కొత్తపల్లి**



నీటి వనరులను ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాడుకోవాలని అంతర్జాతీయ నీటి వనరుల దినోత్సవం సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ జన మానవాళికి నీటి ఆవశ్యకత ఎంతో అవసరమని నీటిని పొదుపుగా వాడుకుంటేనే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అను మల్ల మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన సదస్సు

**సూర్య కరీంనగర్**




వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో సుపథాం సంస్థతో కలిసి నిర్వహించిన వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సులో అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, డా. శ్రీదేవి, డా. సంగీత రెడ్డి, డా. వనజా నరేందర్ రెడ్డి, యోగా గురువు లక్ష్మణ్, సంస్కృతం అధ్యాపకురాలు అరుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు నైతిక విలువలను అలవరుచుకోవాలని, వాటిని ప్రతిదినం ఆచరణలో పెట్టాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో వ్యక్తిత్వ వికాసానికి నైతిక విలువలు కీలకమని పేర్కొంటూ, ఈ విద్యాసంవత్సరం నుంచి భగవద్గీత శ్లోకాల పఠనం, సంగీతం, సంస్కృతం శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. ఇవి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి సమాజంలో ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తాయని అన్నారు. 4 నుండి 8వ తరగతి విద్యార్థులకు ప్రతి ఆదివారం మే 15 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని, ఆసక్తి గల వారు పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవన నైపుణ్యాలు విజయానికి సోపానాలు

**సూర్య కరీంనగర్ టౌన్**




కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో కరీంనగర్ రూరల్ మండలం లోని నగునూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఆదివారం మూడవ రోజు ఉదయం శ్రమదాన కార్యక్రమంలో గ్రామంలోని పలు వీధులను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ, క్రీడా మైదానంలో గల పిచ్చి మొక్కలను చెత్తా చెదారాన్ని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తొలగించి శుభ్రపరిచారు. అనంతరం మధ్యాహ్న కార్యక్రమంలో శాతవాహన విశ్వ విద్యాలయం తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే సవాళ్లను రోజువారి సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన సామాజిక మానసిక నైపుణ్యాలనే జీవన నైపుణ్యాలని తెలియజేశారు.స్వీయ అవగాహన, సృజనాత్మక ఆలోచన, నిర్ణయాలు తీసుకోవడం, ఒత్తిడిని ఎదుర్కోవడం, సమస్య పరిష్కారం వంటి నైపుణ్యాలను పెంపొందిం చుకోవడం ద్వారా విజయం సాధించవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల మాజీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డి, సాగర్, బైరం మహేష్, ఎన్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు..

# ఏప్రిల్ 2 వరకు గ్రామ గ్రామాన రామోత్సవాలు

**- వి.హెచ్.పి**

**సూర్య హుజురాబాద్ రూరల్**



హిందువుల ఆరాధ్య భగవంతుడైన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ రెండు వరకు గ్రామ గ్రామాన రామోత్సవాలు నిర్వహిస్తామని విశ్వహిందూ పరిషత్ హుజురాబాద్ మండల అధ్యక్షుడు కంకణాల రమేష్ రెడ్డి అన్నారు. ఆదివారం హుజురాబాద్ మండలం కనుకులగిద్ద గ్రామంలో వి.హెచ్.పి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో రామోత్సవాలు జరపాలని ఆయన అన్నారు. ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగిరేలా లక్ష్యం పెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశానికి విశ్వహిందూ పరిషత్ మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన చంద్రయ్య, సహ కార్యదర్శి కాశిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారి గోసికొండ కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు అసెంబ్లీలో బీఆర్ఎస్ ప్రైవేట్ బిల్లు

### -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తో పాటు అన్ని పార్టీల మద్దతు కోరిన కోరుకంటి చందర్

**సూర్య-గోదావరిఖని:**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో విఫలమైందని ఆరోపిస్తూ, వాటికి చట్టబద్ధత కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ వచ్చే శుక్రవారం తెలంగాణ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనుందని బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల తరఫున దగాపడిన వర్గాల కోసం ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు వివరించారు. అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందితే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత లభిస్తుందని ఆయన తెలిపారు. “ఎన్నికల సమయంలో ఇచ్చిన



హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేయకపోవడం దురదృష్టకరం. సీఎం తొలి సంతకానికే విలువ లేకపోతే ప్రజలు ఎలా నమ్మాలి?” అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో ప్రజలను మోసం చేసిందని, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలకు కుచ్చుటోపీ పెట్టిందని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల అమలుకు 70 లక్షల మంది రైతులు, 22 లక్షల మంది కౌలు రైతులు, కోటి మంది మహిళలు, లక్షలాది మంది విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు ఎదురుచూస్తున్నారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెట్టనున్నారని వెల్లడించారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సహా అన్ని రాజకీయ పార్టీల ఎమ్మెల్యేలు ఈ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరుకంటి చందర్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా తన హామీల అమలుపై నిబద్ధత ఉంటే, బీఆర్ఎస్ ప్రతిపాదించే బిల్లుకు మద్దతు ఇచ్చి ప్రజలకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు, గోపు ఐలయ్య యాదవ్, కార్పొరేటర్ తాళ్ల చినరాజయ్య తదితరులతో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బహుగుళ్ళ గుట్టపై తొలిసారిగా సత్యనారాయణ స్వామి వ్రతం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం మచ్చుపేట పంచాయతీ పరిధిలోని బహుగుళ్ళ గుట్టపై తొలిసారిగా ఆదివారం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. మచ్చుపేట గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ అక్క బావ గంప రాధిక - భాస్కర్ వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ దొంతుల రాకేష్ మాట్లాడుతూ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో ప్రభుత్వం ఏర్పడిన కొద్ది నెలల్లోనే ప్రజల ఆకాంక్ష మేరకు బహుగుళ్ళ గుట్టకు 2 కోట్ల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం, పవర్ సప్లై ఏర్పాటు చేయడం వల్ల దేవస్థానం మరింత అభివృద్ధి చెందిందని చెప్పారు. గుట్టపై విఘ్నేశ్వర స్వామి, జోడు లింగాలు, వెంకటేశ్వరస్వామి, శివాలయం, హనుమాన్, నాగులమ్మ, కాళికామాత దేవస్థానముల మధ్యలో మొదటిసారి సత్యనారాయణ స్వామి వ్రతం చేసుకోవడం సంతోషంగా ఉందని పూజలో కూర్చున్న దంపతులు గంప రాధిక - భాస్కర్, గంప మౌనిక - కుమార్, గంప దుర్గా - క్రిష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ వ్రతాలు చేయడం ద్వారా దేవస్థానం మరింత ప్రాచుర్యం పొందుతుందని వారు పేర్కొన్నారు.

## స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ కు సన్మానం

**సూర్య సుల్తానాబాద్**




సుల్తానాబాద్ స్వర్ణకారుల సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ ను ఆదివారం వారి నివాసంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో కందు కూరి ప్రకాష్, సత్తయ్య, ఈశ్వర చారి, ప్రభాకర్, కాసర్ల రాజమౌళి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా అరసనపల్లి వెంకటేశ్వరరావుకు ఘన స్వాగతం

### - గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు

**సూర్య - ఎలిగేడు**




ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అరసనపల్లి వెంకటేశ్వరరావు పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమితులైన అనంతరం తొలిసారిగా గ్రామానికి రాగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అరసనపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు అప్పగించడంలో ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచనలుతో, సహకారంతో కీలకమని తెలిపారు. అలాగే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతోనే ఈ స్థాయికి చేరుకున్నానని పేర్కొంటూ, భవిష్యత్తులో కూడా వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా మరింత కృషి చేస్తానన్నారు. గత ఆరు సంవత్సరాలుగా అధికారంలో లేకపోయినా గ్రామ అభివృద్ధి కోసం కృషి చేశామని, ఇప్పుడు అధికారంలో ఉన్నందున మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తానని వెల్లడించారు. గ్రామ ంలో ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, 24 గంటలు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి అండగా నిలిచి, అధికారుల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కీర్తి శ్రీను, వార్డు సభ్యులు ముద్రవేణి కవిత -రాజు, అప్పల మమతా - రాయుడు, లావణ్య - రాజయ్య, సుశీల, గౌతమి, సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, సంపత్ రావు, వెంకటేశ్వర రావు, కొండ తిరుపతి గౌడ్, మోహన్ గౌడ్, అంజయ్య స్వామి, కార్యకర్తలు,, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాయత్రి విద్యానికేతన్‌లో చిన్నారుల కాన్వకేషన్ సందడి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్‌లో యూకేజీ విద్యార్థుల కాన్వకేషన్ వేడుక ఘనంగా నిర్వహించారు. పూర్వ ప్రాథమిక విద్యను విజయవంతంగా పూర్తి చేసిన చిన్నారులు ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్య విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు. ఆడుతూ పాడుతూ నేర్చుకునే ఈ దశలో పిల్లలలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. యూకేజీ పూర్తి చేసి మొదటి తరగతిలోకి ప్రవేశిస్తున్న ఈ సందర్భాన్ని చిరస్మరణీయంగా మార్చడం సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శాసనసభ విప్ కు ఘన సన్మానం...

**సూర్య - పెద్దపల్లి రూరల్**

తెలంగాణ శాసనసభ విప్ గా నియామకమైన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షులు భీమోజు సురేందర్, ఐక్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చేల్లోజు రాజు, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మశ్రీ యాస్వాడ రాకేష్ శర్మ, జిల్లా ఉపాధ్యక్షులు చల్లూరి విష్ణుమూర్తి శర్మ, చంద్రశేఖర శర్మ, విశ్వబ్రాహ్మణ పురోహిత వేద పండితుల ఆశీర్వచనంతో ఘనంగా సన్మానించారు. కరీంనగర్ , పెద్దపెల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం నాయకులు పాల్గొని గోత్రనామార్చిన చేసి ఆశీర్వాదం ఇచ్చి విజయ రమణారావు కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆ భగవంతుని చల్లని చూపులు ఎప్పుడు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు తాటి కోండ లక్ష్మన్ చారి, హరీష్ చారి, బ్రహ్మయ్యచారి, నందుచారి, కృష్ణ చారి పాల్గొన్నారు.



## బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ కు సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వ విప్ గా నియామకం అవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెద్దపల్లి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు ఆయనకు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేద పండితులు ఆయనకు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటకిషన్ రావు, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు మాట్లాడుతూ విజయ రమణారావు కు సముచిత స్థానం దక్కడం సంతోషకరమని, వారు మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోకూరి లక్ష్మణరావు, ఎరబాటి రమాకాంత్ రావు, నరసింహారావు, శ్రవణ్ కుమార్, పురం సురేశ్ చందర్ రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే వేదమూర్తులు నిట్టూరు భార్గవ రామశర్మ, మల్లోజుల సత్యనారాయణ శర్మ, వల్లూరు సత్యనారాయణ శర్మ, పెండ్యాల మహేష్ శర్మ, శ్రీనివాస శర్మ, వెంకటేశ్వర శర్మ, మల్లోజుల రాజేందర్ శర్మ తదితరులు పాల్గొని వేద ఆశీర్వచనాలు అందజేశారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ కు సన్మానం

**సూర్య సుల్తానాబాద్**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వ విప్ గా నియామకం కావడంతో సుల్తానాబాద్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయనను తన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు, రైస్ మిల్ పారిశ్రామికవేత్త పల్ల మురళి పలువురు రైస్ మిల్ సమస్యలపై ప్రభుత్వ విప్ విజ్ఞన్న కు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పారిశ్రామికవేత్తలు అల్లంకి లింగమూర్తి, పల్లా అనిల్, కొమురవెల్లి శ్రీకాంత్, అల్లంకి శ్రీనివాస్, కాసం సత్యనారాయణ, అల్లంకి హరీష్, చకిలం వెంకన్న, పల్లా శరత్ , నాగమల్ల ప్రశాంత్, పల్ల సంతోష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రజల ప్రాణాలకు.... జీవితాలకు విలువ లేదా...!?

**సూర్య, హుజురాబాద్**

ప్రజా సంక్షేమాన్ని ప్రజల ఆరోగ్యాన్ని పర్యావరణాన్ని కాపాడాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా ప్రజల ప్రాణాలకు పర్యావరణానికి హానికరంగా మారే డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ముందుకు రావడం పట్ల హుజురాబాద్ ప్రాంత ప్రజల జీవితాలకు ప్రాణాలకు విలువ లేదా అంటూ ప్రజలు నేతలను ప్రశ్నిస్తున్నారు. హైదరాబాదులోని జవహర్‌నగర్, వరంగల్లోని మడికొండ, కరీంనగర్ పట్టణంలో ఏర్పాటైన డంపింగ్ యార్డులపై తాము రోగాల బారిన పడుతున్నామని, భవిష్యత్తు అంధకారం అవుతుందని ప్రజలు నిరసనలు తెలుపుతుంటే ప్రజాగ్రహానికి భయపడి అక్కడి నుండి హుజురాబాద్‌కు తరలించడానికి ప్రభుత్వం సిద్ధపడటం పట్ల ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వ వ్యవహార తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హుజురాబాద్ పట్టణ శివారులోని గణేష్ నగర్ - సిర్సపల్లి ప్రాంతాల శివారులోని గుట్టల మధ్య ప్రభుత్వం ఏర్పాటు చేయ తలపెట్టిన భారీ డంపింగ్ యార్డ్‌ను అడ్డుకోవడానికి రాజకీయాలకతీతంగా ప్రజలు అఖిలపక్షం ఆధ్వర్యంలో గళ మేత్తారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని వివిఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటు వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బిజెపి, ప్రజా సంఘాలు, మేధావులు, రైతులు యువకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం పి పి పి పద్ధతిలో వేస్ట్ టు ఎనర్జీ (డబ్ల్యూటిఈ) పద్ధతిలో గణేష్ నగర శివారులోని గుట్టల్లో డంపింగ్ యార్డును కోట్లాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిందనీ, ఈ డంపింగ్ యార్డ్ లో వరంగల్ కార్పొరేషన్ కరీంనగర్ కార్పొరేషన్ లతోపాటు జమ్మికుంట హుస్నాబాద్ చొప్పదండి నర్సంపేట పరకాల వర్ధన్నపేట మున్సిపాలిటీల నుండి ప్రతిరోజు 8 టన్నుల చెత్తను సేకరిస్తుందన్నారు . ప్రతిరోజు 800 టన్నుల చెత్తను ఇక్కడికి తరలించి దగ్ధం చేస్తారని, దీంతో ఓజోన్ పొర కు కొరకు నష్టం కలిగించే కాడ్మియం అనే విష వాయువు వెలుబడుతుందనీ, దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు శ్వాసకోశ సంబంధ వ్యాధులు, క్యాన్సర్, చర్మ సంబంధ వ్యాధులతోపాటు నీటి, వాతావరణ కాలుష్యం పెరిగిపోతుందన్నారు. ఈ వాయువు శరీర అవయవాల్లోకి వెళితే ఆ ప్రాంతంలో డిఎన్ఎ తగ్గిపోయి క్యాన్సర్ వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల ఉన్న 15 కిలోమీటర్ల దూరం వరకు దీని వలన నష్టం ఉంటుందన్నారు. ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ఏర్పాట్లు రాజకీయాలకతీతంగా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు మంత్రులు అడ్డుకోవాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలకు జీవితాలకు నష్టం కలిగించే డంపింగ్ యార్డ్ ను అడ్డుకుంటామని ధర్నాలు దీక్షలు చేపడతామని, అన్ని రాజకీయ పార్టీల తో కూడిన కమిటీలు ఏర్పాటు చేసి సీఎం వద్దకు వెళ్లాలని రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని వివిధ రకాల కమిటీలు వేసి వాటి ఆధ్వర్యంలో ప్రతిరోజు ప్రదర్శనలు చేపట్టాలని తీర్మానించారు.



**- అసెంబ్లీలో ప్రస్తావిస్తా... ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

హుజురాబాద్ లో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ పై అసెంబ్లీలో ప్రస్తావిస్తానని, ప్రజలు చేసే పోరాటానికి తాను అండగా ఉంటానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఫోన్ ద్వారా అన్నారు.

**ప్రభుత్వ దృష్టి కి తీసుకెళ్తా...**

**- చైర్ పర్సన్ సుహాసిని**

ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ఏర్పాటును రద్దు చేయాలని కోరుతూ, ఇన్చార్జి ప్రణవ్ బాబు మంత్రి పొన్నం ప్రభాకర్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తానని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అన్నారు.

**ప్రజల ప్రాణాలకు విలువ లేదా..**

**- సామాజికవేత్త సబ్బని వెంకట్**

హుజురాబాద్ లో ఏర్పాటు తలపెట్టిన డంపింగ్ యార్డ్ వల్ల ప్రజారోగ్య దెబ్బతింటుందని ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులకు ప్రజల ప్రాణాలు పట్టవా..? అని, అఖిలపక్ష ఆధ్వర్యంలో చేపట్టబోయే ఆందోళనకు తాను మద్దతుగా ఉంటానని సామాజికవేత్త సబ్బని వెంకట్ అన్నారు.

**- కోర్టులో సవాల్ చేస్తాం... జైపాల్ రెడ్డి**

ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే డంపింగ్ యార్డ్ ఏర్పార్టును నిలువరించేందుకు ప్రజలను చైతన్యవంతం చేసి కోర్టు ద్వారా అడ్డుకుంటామని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి అన్నారు.

**- కాలుష్య పరిశ్రమలను అడ్డుకోవాలి**

ప్రజా ఆరోగ్యానికి నష్టం కలిగించే కాలుష్య పరిశ్రమలను మొదట్లోనే ప్రభుత్వం అడ్డుకోవాలని సిర్స పల్లికి చెందిన కళ్లెపు హనుమంతరావు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి వేల్పుల రత్నం, ముక్కెర రాజు పోల్సాని రామారావు, వర్దినేని రవీందర్రావు కట్కూరి మల్లారెడ్డి, కొండల్ రెడ్డి, కాశెట్టి కుమార్ బెల్లి రాజయ్య వేల్పుల ప్రభాకర్ , రాముల కుమార్ వెంకట్ రెడ్డి , వెంకట రాజశీ, ఎల్లయ్య, వెంకన్న, మార్త రవీందర్, నారాయణరెడ్డి , శశీ తన్ రెడ్డి, సమ్మయ్య, లక్ష్మణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# స్కీములకు గండి.... స్కాం లకు ప్రోత్సాహం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

కాంగ్రెస్ ప్రభుత్వం స్కీములకూ గండికొట్టి, స్కాం లను ప్రోత్సహిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. పెద్దపల్లి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బడ్జెట్ పై బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ల తో కలిసి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన బడ్జెట్ అని , తెలంగాణను తిరోగమనంలోకి నెట్టే బడ్జెట్ అనివిమర్శించారు. అనేక పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం క్రమంగా అటకెక్కిస్తున్నదని, కె సీఆర్ పేరును కనుమరుగు చేస్తోందని అన్నారు. రెండున్నరేండ్లలో 3.47 లక్షల కోట్ల అప్పు చేశామని గర్వంగా చెప్పుకుంటున్న సీఎం.. ఇదీ మేం చేశామని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. రూ.3,24,234 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడీ తప్ప ఏమీ లేదని, 2023-24 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత పన్నుల రాబడి రూ.1,11,798 కోట్లు వచ్చినట్టు నిరుటి బడ్జెట్‌లో పేర్కొన్న ప్రభుత్వం.. 2024-25 సంవత్సరానికి రూ.1,09,233 కోట్లు వచ్చినట్టు తాజా బడ్జెట్‌లో ప్రకటించింది. అంటే ఏడాదిలో రాష్ట్ర ఆదాయం పడిపోయిందని తెలిపారు. పదేండ్లలో 16 శాతం సమ్మిళిత వార్షిక వృద్ధిరేటు తో దేశంలోనే తెలంగాణను టాప్‌స్టేట్‌గా నిలబెట్టిన కేసీఆర్, అటువంటి రాష్ట్రాన్ని తిరోగమనం లోకి నెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.ఆరు గ్యారెంటీలను పూర్తి చేయడానికి కూడా చేతులు రాలేదని , తులం బంగారం, మహాలక్ష్మి కింద మహిళలకు ప్రతినెలా రూ.2,500 ఇలా ఆరు గ్యారెంటీలకు ఈసారి బడ్జెట్‌లో భారీ నిధులు కేటాయించలేదని గుర్తు చేశారు. ఈ బడ్జెట్ రాష్ట్రంలోని దళితులను కూడా మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను మోసం చేయడం కొత్త కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే కష్టాలు, కన్నీళ్లు, కూల్చివేతలు, పేల్చివేతలు అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నారదాసు మారుతీ, పూదరి చంద్ర శేఖర్, కేధం కిషోర్, అప్జల్ బాబా, ప్రేమ్ కుమార్, గాజుల అరుణ్, నేరటి శ్రీనివాస్ బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, దాసరి బాలరాజు, కుమార్ నాయక్, మేకల కొమురయ్య, కుమార్ యాదవ్, బోన్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సుల కోసం ప్రయాణికుల పడిగాపులు

**సూర్య, హుజురాబాద్**

వరుస సెలవుల అనంతరం గమ్యేసనాలకు వెళ్లడానికి సిద్ధమైన ప్రయాణికులు ఆదివారం సాయంత్రం హుజురాబాద్ బస్టాండ్‌ల బస్సులు లేక తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఉగాది రంజాన్ పండుగల అనంతరం సోమవారం కార్యాలయాలకు విద్యాలయాలకు వెళ్లడానికి సిద్ధపడి బస్టాండ్కు రాగా గంటలకు బస్సులు లేక ప్రయాణికులు బస్టాండ్ వేచి ఉన్నారు. ఆర్టీసీ బస్సులన్ని సీఎం మీటింగ్ కోసం వెళ్లడంతో బస్సులు రాక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే అదనుగా ప్రైవేటు వాహనాలు అధికంగా చార్జీలు వసూలు చేశాయి. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణికులు అధిక ధరలకు ప్రైవేటు వాహనాల్లో గమ్యస్థానాలకు చేరుకోవడానికి చేతి చమురు వదులుకున్నారు.



# సీఎం రేవంత్ నాకు అన్యాయం చేశారు

**(మొదటి పేజీ తరువాయి)**

ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 ఏళ్లకు పైగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాకు జగిత్యాల ఎమ్మెల్యే తో పాటు సీఎం కూడా అన్యాయం చేశారని వాపోయారు. నాకు రేవంత్ అంటే గౌరవం ఉన్నా నా సమస్యకు పరిష్కారం అయన దగ్గర కూడా లేదన్నారు. 10 మంది ఎమ్మెల్యేలను పార్టీ వ్యవహారాలకు దూరం పెట్టగలరా అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలను జీవన్ రెడ్డి ప్రశ్నించారు.



# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..**

**సూర్య పెగడపల్లి**

గ్రామాల్లోని అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, ఆదర్శ పాఠశాలలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన వంటశాలను ఆదివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల్లో అలసత్వం వహించకుండా నిర్ణీత సమయాల్లో పనులు పూర్తి చేయాలన్నారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆధునిక కిచెన్ షెడ్ ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని, రానున్న రోజుల్లో విద్యా వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి సామాన్యులకు ఉచిత ఉన్నత విద్యను అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓరుగల అరుణ శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ రాములు గౌడ్, పంచాయతీరాజ్ డి ఈ చెన్నోజ్వల అశ్విన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి సర్పంచ్ రమేష్ నాయక్, మ్యాకల మల్లయ్య, చాట్ల భాస్కర్, కిషన్, గంద్ర వెంకట్రావు శ్రీరామ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రవిచంద్రకు ఉగాది జీవన సాఫల్య పురస్కారం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ, హైదరాబాద్ శ్రుతిలయ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏటా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ఇస్తున్న మాదిరిగా ఈ ఏడాది శ్రుతిలయ సీల్ వెల్ "ఉగాది విశిష్ట ప్రతిభా పురస్కారాలు-2026" లో భాగంగా డా. పొన్నం రవిచంద్ర కు "ఉగాది జీవన సాఫల్య పురస్కారం" ప్రకటించారు. ఈ నెల 24వ తేదీన త్యాగరాయ గానసభలో జరిగే అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాలని రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు చైర్మన్ జి. చిన్నారెడ్డి, మాజీ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్ చేతుల మీదుగా అందచేయనున్నట్లు అవార్డు కమిటీ చైర్మన్ మహ్మద్ రఫీ, శ్రుతిలయ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీమతి ఆమని తెలిపారు. నంది అవార్డుతోపాటు, వరసగా రెండుసార్లు గద్దర్ పురస్కారాన్ని అందుకున్న రవిచంద్ర ఫిల్మ్ జర్నలిస్ట్ గా, డాక్యుమెంటరీ నిర్మాతగా సినిమా రనగంలో కృషి చేస్తున్నందుకు గాను ఉగాది జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. రవిచంద్రతో పాటు సీనియర్ యాంకర్ గాయత్రీ రావు, సీనియర్ వెటరన్ జర్నలిస్ట్ శ్రీనివాసరెడ్డి, రాజ్ న్యూస్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ రోజా స్వర్ణ, మన తెలంగాణ చీఫ్ ఫోటో జర్నలిస్ట్ పరమేశ్వర్, ఎన్టీవీ సీనియర్ న్యూస్ ప్రెసెంటర్ వి. స్వర్ణ ప్రియ, సీనియర్ జర్నలిస్ట్, ఐ డ్రీమ్స్ పొట్లపల్లి స్వరూప, సీనియర్ హోస్ట్, సోషల్ పోస్ట్ మాధురి జి. ఎస్. కె, సీనియర్ హెల్త్ జర్నలిస్ట్ రచన ఎం., సీనియర్ కల్చరల్ జర్నలిస్ట్ ఎం. శ్రీనివాస్, వి 6 కల్చరల్ జర్నలిస్ట్ ఎం. కల్పన లకు ఉగాది మీడియా విశిష్ట ప్రతిభా పురస్కారాలను అందచేయనున్నట్లు వారు తెలిపారు.

# రామాలయం వార్షికోత్సవానికి అద్భుత అలంకరణలు

**-ఘనంగా నిర్వహణకు సిద్ధం -ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు**

**- ఆలయాన్ని నిర్వాహకులు అద్భుతంగా అలంకరించారు**

**సూర్య -ఎలిగేడు**

ఎలిగేడు మండలం లోని సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్మితమైన శ్రీ సీతారామచంద్ర స్వామి, లక్ష్మి నరసింహ స్వామి, గోదా కృష్ణ స్వామి దేవాలయాల ద్వాదశ వార్షికోత్సవ మహా కుంభాభిషేకం మరియు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయాన్ని నిర్వాహకులు అత్యంత వైభవంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో ఆలయ ప్రాంగణం అద్భుతంగా వెలుగొందుతూ భక్తులను ఆకట్టుకుంటోంది. ఈ వార్షికోత్సవాల నేపథ్యంలో ఈ నెల 23వ తేదీ నుంచి 25వ తేదీ వరకు పలు ధార్మిక కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 23వ తేదీ ఉదయం 8.30 గంటల నుంచి వేద స్వస్తి కార్యక్రమంతో ప్రారంభమై గోపూజ, గణపతి పూజలు నిర్వహించబడతాయి. అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాలకు సమీప



గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని అంచనా వేస్తున్నారు. 24వ తేదీ ఉదయం 8.30 గంటల నుంచి గురువందనం, వేద స్వస్తి, నిత్య పూజలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆధ్యాత్మిక సందేశాలు అందించనున్నారు. ఆలయ పరిసరాలు భక్తి గీతాలు, వేదమంత్రాలతో మారుమోగనున్నాయి .25వ తేదీ ఉదయం 6.30 గంటల నుంచి గురువందనం, వేద స్వస్తి పూజలు, హవన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ హవన కార్యక్రమాలు గ్రామ శాంతి, సమృద్ధి కోసం నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. అలాగే ఈ నెల 27వ తేదీ ఉదయం 11.00 గంటలకు ప్రధాన ఆకర్షణగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని దర్శించేందుకు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమాల ఏర్పాట్లను వేదిక నిర్వహణ సభ్యులు గోవింద చర్మ ఆచార్యులు, వాల్మీకం శరత్ శర్మ, పిప్పళ్ళపల్లి చంద్రశేఖర్ శర్మ మరియు వైదిక బృందం పర్యవేక్షిస్తున్నారు. కార్యక్రమాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రామాలయం కమిటీ తెలిపారు.

## ఓసీపీ-3 ప్రాజెక్ట్ లో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి

**-అభినందించిన జీఎం బండి వెంకటయ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ–2 డివిజన్ ఓసీపీ–3 ప్రాజెక్ట్ రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి సాధించిందని జీఎం బండి వెంకటయ్య తెలిపారు. ఓసీపీ–3 ప్రాజెక్ట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు ప్రాజెక్టు అధికారులను, గని సిబ్బందిని, కార్మికులను ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంధర్భంగా జీఎం బండి వెంకటయ్య మాట్లాడుతు అత్యధికంగా ఓబి (2.35 ఎల్‌బిసిఎం), 39,807 టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించి ఈ ఆర్థిక సంవత్సరం కొత్త రికార్డును నెలకొల్పారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య మాట్లాడుతూ... నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించడంలో కార్మికులు ప్రదర్శించిన అంకితభావం, సమిష్టి కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. భారీ యంత్రాల వినియోగం, మెరుగైన ప్రణాళికతోనే ఈ స్థాయిలో ఉత్పత్తి సాధ్యమైందని ఆయన తెలిపారు. ముఖ్యంగా శుక్రవారం ఒకే రోజున అత్యధిక స్థాయిలో బొగ్గు తీయడం గర్వకారణమని, ఇదే స్ఫూర్తితో ఆర్థిక సంవత్సరం చివరి వరకు మరిన్ని విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తితో పాటు రక్షణ విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేయాలని సూచించారు. ఇందుకు కృషి చేసిన ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్, మేనేజర్ భరత్ కుమార్, గని కార్మికులను, సూపర్వైజర్ లను, అధికారులను, సహకరించిన యూనియన్ ప్రతినిధులను జిఎం బండి వెంకటయ్య ప్రత్యేకంగా అభినందించారు. గని అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు సమన్వయంతో పనిచేసి గని పేరును నిలబెట్టినందుకు వారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులందరికి మిఠాయి పంపిణీ చేశారు.

## కొడిమ్యాల రైతు వేదికలో సీఎం కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం

**- నిధుల విడుదల, ఫ్యాక్టరీ ప్రారంభం**

**సూర్య కొడిమ్యాల**



సిద్దిపేట జిల్లా నర్మెట్ట గ్రామంలో ఆదివారం సాయంత్రం 3.30 గంటలకు ముఖ్యమంత్రి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి, యాసంగి రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల ద్వారా ప్రత్యక్ష ప్రసారం నిర్వహించా రు. కొడిమ్యాల, పూడూరు, తిర్మలాపూర్ రైతు వేదికలలో ఈ కార్యక్రమాన్ని లైవ్‌గా వీక్షించారు. కొడిమ్యాల రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, స్థానిక సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి పాల్గొన్నారు. అలాగే రామకిష్టాపూర్ సర్పంచ్ ఎన్. మహేష్, తిర్మలాపూర్ సర్పంచ్ టీ. అంజయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కె. రాజేశ్, పాక్స్ సీఈఓ గంగాధర్, ఏఈఓలు రాజేష్, గ్రీష్మ, శ్రీలత, తేజస్విని, పలువురు రైతులు హాజరై కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, రైతు సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలను అభినందించారు.

## పడకేసిన పారిశుద్ధ్యం

**సూర్య మల్లాపూర్**



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పరిపాలన అందించాల్సిన పంచాయతీలే పారిశుధ్యం విషయంలో పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ కోసం గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ నిధుల నుంచి ఖర్చు చూపుతున్నా కొన్ని గ్రామాల్లో పరిశుభ్రత కానరావడం లేదు. మండలంలోని మొగిలిపేట్ గ్రామంలో సుమారు 300మంది విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో అపరిశుభ్రంగా దుర్వాసన వెదజల్లుతూ చిన్నపాటి డంపింగ్ యార్డ్ తలపిస్తుంది. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు విద్యార్థులకు చెత్తకుప్పలు స్వాగతం పలుకుతున్నాయి. పాఠశాల ప్రహరి గోడ ఆనుకుని వున్న డ్రెయినేజీ లో నీరు నిల్వ వుండి దోమలు విజృంభిస్తున్నాయి. గ్రామాల్లో పారిశుధ్యం పై మండల స్థాయి అధికారులు కూడా పట్టించుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పారిశుధ్యంపై దృష్టి సారించాలని పాఠశాల ఆవరణలో పారిశుధ్య పనులు, శానిటేషన్ చేయించాలని ప్రజలు, విద్యార్థులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## పేదల ఆరోగ్యానికి 'కాంగ్రెస్' భరోసా

**- సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తోందని, నిరుపేదలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఆపద తలెత్తినా ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఆదివారం కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో ఉన్న బాధితుడికి అండగా. కోరుట్ల మండలం మోహన్‌రావుపేట గ్రామానికి చెందిన గుండవేని శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకోవాల్సి రావడంతో, అతని ఆర్థిక పరిస్థితిని గమనించిన జువ్వాడి కృష్ణారావు, నాయకులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం రూ. 4.50 లక్షల విలువైన ఎల్‌ఓసి మంజూరు చేసింది. ఈ పత్రాన్ని జువ్వాడి కృష్ణారావు బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావుపేట సర్పంచ్ సరికెల లతికా నరేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం రాజాం, నాయకులు పత్తిపాక రాజు, సంద మహేష్, జాగర్ల మహేష్, ముస్కెమ్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా పోచమ్మ బోనాల కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని అమ్మవారికి బోనం సమర్పించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నెత్తిన బోన మెత్తుకుని అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల నిర్మాణం ద్వారా ఆధ్యాత్మిక చింతన పెంపొందుతుందని, అమ్మవారి ఆశీస్సులతో మంథని ప్రాంత ప్రజలు సుభిక్షంగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు.

## సీతారాముల కళ్యాణానికి ఎమ్మెల్యే కి ఆహ్వానం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల 8వ వార్డు హనుమాన్ నగర్ లో అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాలని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు ఆహ్వాన పత్రిక అందించారు. ఆదివారం అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యేని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఉత్సవంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వానరాశి తిరుమలయ్య మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, మధు, కొమురయ్య, రామకృష్ణ, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## సాటా ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ వేడుకలు

**సూర్య జగిత్యాల**



సౌదీ అరేబియాలోని రియాద్ నగరంలో సౌదీ అరేబియా తెలుగు సంఘం (సాటా) ఆధ్వర్యంలో ఉగాది, రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయుల సంస్కృతి సంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ఉగాది, రంజాన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సాటా రియాద్ అధ్యక్షుడు శ్రీనివాస్ మచ్చ మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగలను కలిసి జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమ ంలో సాటా సౌదీ అరేబియా అధ్యక్షుడు స్వామి స్వర్ణ, సాటా ఫౌండర్ మల్లేశన్, రియాద్ కోర్ టీం సభ్యులు శర్వాణి, విద్యాధరణి, కోకిల ఓత్లూరి, ప్రీతి చౌహాన్, మహమ్మద్ నూరుద్దీన్, యోగేశ్వర రావు వీరవల్లి, సింగ నరేష్ కుమార్, అహ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ అబ్దుల్ ఘఫ్ఫార్, మిధున సురేష్, ముదిగొండ శంకర్, మురళీ క్రిష్ణ బూసి, లోకేష్ తాళ్ళ అబ్దుల్ నయీం ఖయ్యూమ్, అయాజ్, ఖాజా ముజమ్మిల్ ఉద్దీన్, అహ్మద్ మోహియుద్దీన్ రోజ్దార్ సయ్యద్ (అస్లాం), ఫణి కుమార్ అయ్యగారి, పెంటపాటి శ్రీ చరణ్ మహమ్మద్ కమిల్, దూడం సంజీవ్, శేఖర్ పదాల పాల్గొన్నారు.

## గీతా కార్మికుడికి గాయాలు

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం ఇప్పలనర్సింగా పూర్ గ్రామములో ఆదివారం ప్రమాదవ శాత్తు తాటి చెట్టు పై నుండి పడి పల్లె రవి అనే గీతా కార్మికుడికి తీవ్ర గాయాలయ్యా యని గ్రామస్తులు అన్నారు. గాయపడిన రవిని 108లో ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు.

# జనగామలో ఘనంగా కామాక్షిదేవి-ఏకామ్రేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాలు

**సూర్య-గోదావరిఖని:**
రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనగామ గ్రామంలో వెలసిన కామాక్షిదేవి (మహమ్మాయి దేవి) సమేత ఏకామ్రేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ఆదివారం కొనసాగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. ఆలయానికి



చేరుకున్న ఆమెకు అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మనాలి ఠాకూర్ అమ్మవారు, స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి నిర్వహించిన హోమ కార్యక్రమంలో పాల్గొని దేవుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ వేడుకల్లో 7వ డివిజన్ కార్పొరేటర్ వేగోలపు రమాదేవి-గంగ శీను, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక శోభను చేకూర్చారు.

# సేవలకు గుర్తింపు,నిబద్ధతకు న్యాయం
# కొమురయ్యకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గంలో స్థానం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము పోచాలు**

**సూర్య జూలపల్లి**
కాంగ్రెస్ పార్టీ అందించిన సేవలకు గుర్తింపు,నిబద్ధతకు న్యాయం జరిగి సిరికొండ కొమురయ్యకు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గం లో చోటు లభించిందని మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము పోచాలు అన్నారు.మండల కేంద్రానికి చెందిన సిరికొండ కొమురయ్య కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమితులైన సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము పోచాలు మాట్లాడుతూ "కాంగ్రెస్ పార్టీకి నిబద్ధతతో సేవలందించిన కొమురయ్యకు జిల్లా పదవి సముచిత గౌరవమని ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం



అవుతుందని,పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా నిబద్ధతతో పనిచేస్తూ కార్యకర్తలను సమన్వయం చేయడంలో ముందుంటారని,గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పనిచేస్తున్న ఆయనకు జిల్లా స్థాయి బాధ్యతలు రావడం జూలపల్లి మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు. అనంతరం కొమురయ్య మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని,కార్యకర్తలతో కలిసి పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని అన్నారు. నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు బండి స్వామి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చుక్కయ్య వార్డ్ సభ్యుడు ఎదుల్ల కనుకయ్య, కాంగ్రెస్ నాయకులు ఐరుమల్ల రాములు, ఎలుకపల్లి లచ్చయ్య,చీగుల్ల బీరయ్య,బొంగాని రమేష్, దీకొండ రమేష్,గోస్కుల రాజేంద్ర ప్రసాద్,దాడి కుమార్ సంతోష్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# మిద్దె రాములు వారసత్వానికి కొత్త ఊపిరి..

**- తాత బాటలో మనువడు**

**సూర్య, వేములవాడ**



తెలంగాణ మట్టి మనిషి, ఒగ్గు కథ చక్రవర్తి దివంగత శ్రీ మిద్దె రాములు ప్రపంచ యవనికపై వదిలిన చెరగని ముద్ర నేటికీ సజీవంగా విరాజిల్లు తోంది. ఆయన భౌతికంగా మన మధ్య లేకపో యినా, ఆయన అందించిన కళా సంపద మాత్రం అప్రతిహతంగా కొనసా గుతోంది. తాజాగా ఆయన కుమారుడు తీగల మిద్దె పర్శరాములు, మనువ డు తీగల మిద్దె వినీత్ కుమార్ కలిసి ఒగ్గు కథా వైభవాన్ని సరికొత్తగా చాటిచెబుతున్నారు. దశాబ్దాల పాటు ఒగ్గు కథను ఖండాంతరాలు దాటించిన మిద్దె రాములు గారి తర్వాత, ఆ బాధ్యతను పర్శరాములు గారు భుజాని కెత్తుకున్నారు. తండ్రి నేర్పిన విద్యను తూచా తప్పకుండా పాటిస్తూ గత కొన్నేళ్లుగా వేదికలపై ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇప్పుడు అదే బాటలో మూడవ తరం ప్రతినిధిగా వినీత్ కుమార్ రంగప్రవేశం చేయడం కళాభి మానులను మురిపిస్తోంది.ప్రస్తుతం జరుగుతున్న ప్రదర్శనల్లో ఈ తండ్రీకొ డుకుల జోడీ హైలైట్‌గా నిలుస్తోంది. తండ్రి పర్శరాములు తన అనుభవ ంతో కథా గమనాన్ని నడిపిస్తుంటే, మనుమడు వినీత్ తన తాతగారి మేనరిజమ్ను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారు. ముఖ్యంగా వినీత్ చేసే 'బోనం' విన్యాసాలు ప్రేక్షకులను అబ్బురపర స్తున్నాయి.మా తాతగారు మాకు ఇచ్చిన గొప్ప ఆస్తి ఈ కళ. దీన్ని మారుమూల పల్లెల నుండి మహానగరాల వరకు తీసుకువెళ్లడమే మా లక్ష్యం" అని వినీత్ కుమార్ ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు. స్థానిక కళాభిమానులు సైతం "మిద్దె రాములు గారి వారసత్వం సరైన చేతుల్లోనే ఉంది" అంటూ ఈ తండ్రీకొడుకులను అభినందిస్తున్నారు

# తాటి చెట్టుపై నుండి జారి గీతకార్మికుడికి గాయాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని చీకురాయి గ్రామానికి చెందిన సిద్దగోని రవి (52) అను గీత కార్మికుడు రోజులాగే వృత్తిరీత్యా తాటిచెట్టు ఎక్కుతుండగా ఆదివారం ప్రమాదవశాత్తు చెట్టుపై నుండి జారీ కింద పడడంతో తన తలకు, చేతులకు కాళ్లకు గాయాలయ్యాయి. గమనించిన తోటి గీత కార్మికులు వైద్యం కోసం సదయ్యను పెద్దపల్లి ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు.రవి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని చీకురాయి గౌడ సంఘం అధ్యక్షుడు గుర్రం సతీష్ తో పాటు తోటి గీతకార్మికులు కోరారు.

# ఎల్లమ్మ ఆలయ కమిటీ అధ్యక్షుడిగా గుండ రమేష్ గౌడ్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయ కమిటీకి నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా గుండ రమేష్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా గుండ రాజయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడు తూ... నాపై నమ్మకముంచి నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న గౌడ సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలిపారు.ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి .ఆదివారం బేగంపేట గ్రామంలో ఈ ఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట గ్రామానికి చెందిన కెక్కర్ల సాయి బాబు గౌడ్(50) బేగంపేట గ్రామ శివారులో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడిపోయాడు .దీంతో గీత కార్మికునికి చేయి విరిగి తీవ్ర గాయాల య్యాయి .తోటి గీత కార్మికులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. గీత కార్మికునికి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని పలువురు గౌడ సంఘం నాయకులు కోరారు.

# అయిలాపూర్‌లో వైభవంగా శ్రీ రాధాకృష్ణుల కళ్యాణం

**సూర్య కోరుట్ల**



కోరుట్ల మండలంలోని అయిలా పూర్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక శ్రీ రమణానంద మహర్షి గీతాశ్రమం 47వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నాడు శ్రీ రాధాకృష్ణుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు.స్వాముల వారి కరకమలాలతో శాస్త్రోక్త వేడుక ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి స్వాముల పర్యవేక్షణలో, వారి కరకమలాల మీదుగా కళ్యాణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. వేద మంత్రో చ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన ఈ వేడుకను వీక్షించేందు కు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు కోరుట్ల మండల కాంగ్రె స్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి హాజరయ్యారు.వారితోపాటు కాంగ్రెస్ నాయకులు బండ్ల సరోజన, ఎల్లేటి పుల్లారెడ్డి, శశిధర్ రెడ్డి, పద్మ తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల కోలాహలం, ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఆశ్రమ ప్రాంగణం భక్తిపారవశ్యంలో మునిగితేలింది.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-మండల వైద్యాధికారి సల్మా బేగం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలం లో నిర్వ హించే ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సల్మా బేగం పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక రెండవ విడతలో భాగంగా కమాన్‌పూ ర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 25వ తేదీన "మెగా వైద్య శిబిరం" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో వివిధ వైద్య విభాగాలకు చెందిన నిపుణులు పాల్గొని ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణులు), జనరల్ ఫిజిషియన్, ఆర్థోపెడిక్ (ఎముక ల వైద్యుడు), నేత్ర వైద్యుడు, శిశు వైద్యుడు, దంత వైద్యులు అందుబా టులో ఉండి కమాన్‌పూర్ మండలం మరియు పరిసర గ్రామాల ప్రజలకు సమగ్ర వైద్య పరీక్షలు, చికిత్సలు అందించనున్నారు. ముఖ్యంగా గ్రామా ల్లోని సమైక్య సంఘాల మహిళలు, వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఈ అవకాశాన్ని వినియో గించుకోవాలని కోరారు. ప్రజాప్రతిని ధులు, సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేసి తమ గ్రామాల ప్రజలను శిబిరానికి తీసుకురావాలని కోరారు.

# గొంగడి ధర్నాను గొర్రెల కాపరులు విజయవంతం చేయాలి

**-యాదవ సంఘం అధ్యక్షుడు మేకల రాంచందర్ యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రత్నాపూర్ గ్రామానికి చెందిన యాదవులు, గొర్రెల కాపరులు తమ హక్కులు, జీవనోపాధి పరిరక్షణ కోసం సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముం దు నిర్వహించే "గొంగడి ధర్నా"కు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని గ్రామ యాదవ సంఘం అధ్యక్షుడు మేకల రాంచందర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రత్నాపూర్ యాదవ సంఘం అధ్యక్షుడు మేకల రాంచందర్ యాదవ్ మాట్లాడుతూ ఇది సాధారణ కార్యక్రమం కాదని, గొర్రెల కాపరుల ఆత్మగౌ రవాన్ని కాపాడుకునే చారిత్రాత్మక పోరాటమని పేర్కొన్నారు. మార్కెట్ స్థలాలు, జీవనోపాధి, సమాజ హక్కులు రక్షించుకోవడానికి సమాజం ఐక్యంగా ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. గొంగడి ధర్నాకు ప్రత్యేకతగా ప్రతి గొర్రెల కాపరి సంప్రదాయ గొంగడిని ధరించి పాల్గొ నాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా తమ ఐక్యతను ప్రభుత్వానికి చాటిచెప్పాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి వందల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని, స్వచ్ఛందంగా పాల్గొని సమాజ గౌరవాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమం ద్వారా గొర్రెల కాపరుల సమస్యలు ప్రభుత్వ దృష్టికి చేరి, తగిన పరిష్కారాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాగేపల్లి లో దోమల నివారణకు ఫాగింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**
రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో దోమల వల్ల వ్యాపించే వ్యాధులను పూర్తిగా నివారించేందుకు ఆదివారం ఫాగింగ్ చేశారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణే ప్రధాన లక్ష్యంగా తీసుకుని గ్రామ సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ ఆధ్వర్యంలో ఈ ఫాగింగ్ జరిగింది. ఎప్పటికప్పుడు ప్రజల ఆరోగ్యం కోసం నిరంతర చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పందుల సోము, నిమ్మల మమత సంతోష్, బాద్రపు శ్రీనివాస్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మక్కల కొనుగోలుకు 5వేల కోట్లు.

### - కూరగాయల సాగు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గం రైతులకు కూరగాయల చిరు సంచులను ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్ పంపిణీ చేశారు .అనంతరం సిద్దిపేట జిల్లా నర్మెట్ట లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న ఆయిల్ ఫామ్ కర్మాగారానికి వెళుతున్న రైతుల బస్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూరగాయల సాగు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనీ,23వేల ఎకరాల్లో కూరగాయల సాగు కు ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తుంది అన్నారు.జగిత్యాల రైతు బజార్ లో నేడు పక్క జిల్లాల నుండి రైతులు దళారులు వస్తున్నారనీ జగిత్యాల కు రైతు బజార్ ఒక



బ్రాండ్ గా మారిందన్నారు.సిద్దిపేట దగ్గర నర్మెట్ట లో ఆయిల్ ఫామ్ కర్మాగారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభం అవుతుందన్నారు.ఒక ఎకరా వరకు నేడు రైతు భరోసా నిధులు విడుదల కానున్నాయనీ,రాష్ట్రంలో రైతు పక్షపాతి ప్రభుత్వం నడుస్తుందన్నారు.ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతులు టన్నుకు 21 వేల మద్దతు ధర లభిస్తుందనీ,ఇతర దేశాల నుండి లక్ష కోట్ల రూపాయల ఫామ్ ఆయిల్ దిగుమతి చేసుకుంటున్నామన్నారు.జగిత్యాల లో35 వేల ఎకరాల్లో మక్క జొన్న సాగు చేశారనీ,మక్కల కొనుగోలు కు ప్రభుత్వం 5వేల కోట్ల ను కేటాయించిందనీ తెలిపారు. మార్క్ ఫెడ్దాదాపు 10వేల కోట్ల నష్టాల్లో ఉందని అన్నారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలనీ,కోతుల బెడద లేని ఆయిల్ ఫామ్ వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. తాను సైతం వ్యవసాయ భూమి లో ఆయిల్ ఫామ్ సాగు కు కృషి చేస్తా నన్నారు.జగిత్యాల పట్టణం లో 9కోట్ల తో వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభం కానుందనీ ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి కె.స్వాతి, ఉద్యాన విస్తరణ అధికారి అనిల్, ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, రైతు నాయకులు నక్కల రవీందర్ రెడ్డి, సమిండ్ల శ్రీనివాస్, రౌతు గంగాధర్, గోడిసెల గంగాధర్,బాల ముకుందం, మహేష్, నారాయణ రెడ్డి, సర్పంచులు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గూటికి గంభీరావుపేట సర్పంచ్ పద్మాగౌడ్

### - సీఎం రేవంత్ రెడ్డి 'ప్రజా పాలన'కు ఆకర్షితులయ్యే చేరిక - కేటీఆర్, బీఆర్ఎస్ తీరుపై వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ విమర్శలు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగుతున్న 'ప్రజా పాలన'కు ఆకర్షితులై సిరిసిల్ల జిల్లాలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా గంభీరావుపేట సర్పంచ్ మల్లుగారి పద్మాగౌడ్ తో పాటు ఆమె భర్త, సీనియర్ నాయకులు మల్లుగారి నర్సాగౌడ్, మరికొంతమంది వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో,రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కటుకం మృత్యుంజయంల ఆధ్వర్యంలో వీరు అధికారికంగా పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ మాట్లాడుతూ, అధికారంలో ఉన్న పార్టీతోనే తమ ప్రాంత అభివృద్ధి సాధ్యమని నమ్మి వచ్చిన గంభీరావుపేట



సర్పంచ్ కు కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల సహాయ సహకారాలతో గంభీరావుపేట గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతామని స్పష్టం చేశారు.

**- కేటీఆర్ పై తీవ్ర విమర్శలు**

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో గంభీరావుపేట మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అజ్మతుల్లా హుస్సేన్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేకనే స్థానిక శాసనసభ్యులు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఆ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కనీసం అసెంబ్లీకి కూడా రాకుండా కేటీఆర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రూ.51 వేల కోట్ల బకాయిలు వెంటనే చెల్లించాలి

### - సింగరేణి కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే ఏప్రిల్ లో సమ్మె తప్పదు - ఏఐటీయూసీ నేతల హెచ్చరిక

**సూర్య-గోదావరిఖని:**

సింగరేణి సంస్థకు తెలంగాణ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.51 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, కొత్త గనులను ప్రారంభించాలని ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం గోదావరిఖని పట్టణ ప్రధాన చౌరస్తాలో నిర్వహించిన "సేవ్ సింగరేణి పోరుజాత" కార్నర్ మీటింగ్‌లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. విపరీతమైన రాజకీయ జోక్యాల కారణంగా సింగరేణిలో కొత్త బొగ్గు గనులు ప్రారంభం కావడం లేదని, ఇప్పటికే ఉన్న గనులు మూసివేత దశకు చేరుకుంటున్నాయని



ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం కొత్త గనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తోందని అలాగే ఏసిబి విచారణ పేరుతో నిలిపివేసిన మెడికల్ బోర్డును పునఃప్రారంభించాలని, విజిలెన్స్ కేసులు, మారుపేర్ల కారణంగా ఉద్యోగాలు పొందని కార్మికుల డిపెండెంట్లకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో ఏఐటియుసితో యాజమాన్యం ఒప్పుకున్న డిమాండ్లను అమలు చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా "సేవ్ సింగరేణి పోరుజాత" నిర్వహిస్తామని తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే ఏప్రిల్‌లో సమ్మెకు దిగుతామని ఏఐటీయూసీ నేతలు హెచ్చరించారు. ఈ సమావేశానికి యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ అధ్యక్షత వహించగా, నాయకులు వీరభద్రం, వై.వి.రావు, ముస్కె సమ్మయ్య, కవ్వంపల్లి స్వామి, బాజీసైదా, కనకరాజు, సూర్య, సంకె అశోక్, మాదన మహేష్, రంగు శ్రీను, ఎం.ఎ. గౌస్, విజయలక్ష్మి, ఓదెమ్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందు గోదావరిఖని భాస్కర్‌రావు భవన్ నుంచి చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలతో కార్యక్రమానికి ఉత్సాహాన్ని నింపారు.

# పెంచికల్ పేట్ గ్రామంలో సౌర విప్లవం

### - సర్పంచ్ ప్రోత్సాహంతో ముందడుగు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకానికి ఆకర్షితులైన పెంచికల్ పేట్ గ్రామ ప్రజలు సౌర విద్యుత్ ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో విజయవంతం చేయడానికి సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ విశేష కృషి చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ నిర్వహించిన ప్రచార కార్యక్రమం ప్రభావంతో గ్రామంలో సౌర శక్తి వినియోగం పై అవగాహన పెరిగింది. ఈ క్రమంలో గ్రామ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ సర్పంచ్ తమ ఇంటిపైనే సోలార్ ప్యానెల్‌లు ఏర్పాటు చేసి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ మాట్లాడుతూ "సౌర విద్యుత్ ద్వారా ప్రతి గృహానికి నాణ్యమైన విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. ఇది పర్యావరణానికి హాని చేయకుండా శుభ్రమైన శక్తిని అందిస్తుంది. అంతేకాకుండా, విద్యుత్ బిల్లులు తగ్గడంతో పాటు కుటుంబాలకు అదనపు ఆదాయం కూడా పొందే అవకాశం ఉంటుంది" అని తెలిపారు. సౌర ప్యానెల్‌ల వినియోగం వల్ల ప్రభుత్వం పై ఉండే విద్యుత్ భారాన్ని తగ్గించడం తో పాటు, పర్యావరణ పరిరక్షణలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రతి ఇంటిలో సౌర విద్యుత్ ఏర్పాటు చేయడం ద్వారా గ్రామం సంపూర్ణ శక్తి స్వావలంబన దిశగా పయనించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం, అవగాహన, సహకారం అత్యవసరమని సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ పిలుపునిచ్చారు. గ్రామంలో సౌర విద్యుత్ విస్తరణతో పెంచికల్ పేట్ త్వరలోనే పర్యావరణ అనుకూల గ్రామంగా గుర్తింపు పొందే అవకాశం ఉంది.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### - రైతు భరోసా నిధులపై ఆనందం



**సూర్య కొడిమ్యాల**

రైతు అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. యాసంగి రైతు భరోసా నిధుల మొదటి విడతలో భాగంగా 70 లక్షల మంది రైతులకు ఎకరాకు రూ.6000 చొప్పున మొత్తం రూ.3590 కోట్లను సిద్దిపేట జిల్లా నర్మెట్ట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయడంపై మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా రైతు భరోసా నిధులను విడుదల చేయడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, మండల సర్పంచులు నేరెళ్ల మహేష్,మాజీ సర్పంచులు మ్యాకల మల్లేశం, పర్లపల్లి ప్రసాద్, కిసాన్ సెల్ అధ్యక్షులు రాఘవ రెడ్డి, మైనార్టీ నాయకులు హుసేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ చెరువు తూము ధ్వంసం.

### - తూము ద్వారా వృధాగా పోయిన చెరువు నీరు.

### - తాత్కాలిక మరమ్మతులు చేసి నీటిని ఆపిన సర్పంచ్ బోయిని రమేష్.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని ముది మణిక్యం గ్రామంలోని పోచమ్మ చెరువు తుమును శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గేట్ మొత్తం పైకి ఎత్తివేసి ధ్వంసం చేశారని,తూము చాలా ప్రమాదకరంగా ఉందని ముదిమాణిక్యం గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ తెలిపారు.గ్రామంలో ఇలా దొంగతనాలు జరగడం,ధ్వంసం చేయడం లాంటి వ్యవస్థ ఉండటం చాలా బాధాకరం అన్నారు.ఇట్టి విషయంపై ఇరిగేషన్ డీఈ కి,చిగురుమామిడి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మోటర్ దొంగతనాలు విచ్చలవిడిగా గ్రామంలో జరుగుతున్నాయని గ్రామ ప్రజలుజాగ్రత్తగా ఉండాలని,ఇలాంటి దొంగల వ్యవస్థను రూపుమాపేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని సర్పంచ్ కోరారు.

# బడ్జెట్ కేటాయింపుల్లో దళితులకు తీవ్ర అన్యాయం

## - దళితులను విస్మరిస్తే ఊరుకునేది లేదు

## - జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ప్రసాద్



**సూర్య సారంగాపూర్**

రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో దళితులకు బడ్జెట్ కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు ఎండబెట్ల ప్రసాద్ ఆరోపించారు. సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు లో దళితుల జరిగిన అన్యాయం పట్ల నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితులకు ప్రత్యేకంగా దళిత బంధు పేరిట ప్రత్యేకంగా బడ్జెట్లో 33 వేయిల కోట్ల రూపాయలు కేటాయిస్తే, నేటి ప్రభుత్వ హయాంలో దళితులకు సగం రూపాయల బడ్జెట్ కేటాయించా లేదని విమర్శించారు, ప్రతి లబ్ధిదారునికి 10 లక్షల రూపాయల దళిత బంధుకు బదులు 12 లక్షల రూపాయల దళితబంధు హామీతో దళితులను మభ్యపెట్టి అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి దళితుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. అలాగే కెసిఆర్ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ పథకం పేరిట దళితులకు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించడానికి స్కాలర్ షిప్స్ అందించేదని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ పథకం కింద స్కాలర్షిప్స్ మంజూరు చేయడం లేదని పేర్కొంటూరు.వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.తెలంగాణ దళితుల కు బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించే వరకు ఊరుకునేది లేదని,రాబోయే రోజుల్లో రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఖబడ్దార్ రేవంత్ రెడ్డి దళితులను చిన్నచూపు చూస్తే సహించేది అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అనంతుల గంగారెడ్డి,, మ్యాకల జలంధర్, తోట జయకర్,మేసు భీమా నర్సయ్య, రాగుల లింగారెడ్డి, అల్లేపు సురేష్, మాజీ సర్పంచ్ పల్లేపు వెంకటేష్ పాల్గొన్నారు.

---

# గరికపాటి వ్యాఖ్యలు వెనుకకు తీసుకోవాలి

## - టిపిటిఎఫ్ వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి దూస సంతోష్



**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో ధర్మ టీచర్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్నం భోజనంపై ప్రవచనకర్త గరికపాటి వాక్యలను ఖండించారు. ఈ సందర్భంగా ధర్మ టీచర్ యూనియన్ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ పాఠశాలల మధ్యాహ్నం భోజనంపై ఆయన వాక్యాలను ఆక్షేపనియమని పేర్కొన్నారు. భారతదేశంలో కోట్లాది పిల్లలు పౌష్టికాహార లోపంతో బాధపడుతున్నారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన అనంతరం పిల్లల పౌష్టికార భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రవేశపెట్టారు. ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు రోజులు గుడ్డు పెట్టడం జరుగుతుందన్నారు. కానీ గరికపాటి ప్రభుత్వ పాఠశాల పిల్లలకు గుడ్డు ఇవ్వడంపై ప్రశ్నిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అవమానించినట్లు మాట్లాడడం నిరుపేదలకు చదువును, ఆహారాన్ని దూరం చేసే కుట్ర అని, వెంటనే ఆయన వాక్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం టిపిటిఎఫ్ వేములవాడ మండల ప్రధాన కార్యదర్శి దూస సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంపై గరికపాటి చేసిన వ్యాఖ్యలు అనుచితమని, అవి పిల్లల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం అనేది అంతర్జాతీయ అమలవుతున్న పథకం అని, ఇది భారతదేశంలో ఆహార భద్రత చట్టంలో భాగం అన్నారు. దీన్ని మరింత సమర్ధవంతంగా అమలు చేయడానికి స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలని, మరింత బడ్జెట్ ను కేటాయించి పిల్లలకు పౌష్టికాహార భద్రతను కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిటియు జిల్లా గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, జిల్లా కో-కన్వీనర్స్ గొట్టిముక్కల శేఖర్, మల్యాల రామస్వామి, బిటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ దీకొండ విజయ్ కుమార్, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ప్యారం లక్ష్మీనారాయణ, బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

---

# జగిత్యాల పట్టణ అభివృద్ధిపై ఎల్ఈడి స్క్రీన్ ప్రదర్శన

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ ప్రజాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షులు సూరజ్ శివశంకర్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణ అభివృద్ధి పై ఎల్ఈడి స్క్రీన్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని రోడ్ల పైన 45 సంవత్సరాల నుంచి ప్రజలు చాలా కష్టాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రజల కష్టాలకు ఇబ్బందులకు మన స్థానిక పాలకులు నాయకులు లే కారణం అని ఆరోపించారు. అందుకే ఈ సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆదివారం వివేకానంద మినీ స్టేడియం జగిత్యాల ఆవరణలో ఎల్ఈడి స్క్రీన్ టీవీ ఏర్పాటు చేసి దాని ద్వారా జగిత్యాల పట్టణంలో వెడల్పులేని యావర్ రోడ్డులో ప్రమాదాలకు గురి అవుతున్న ప్రజలు పాత బస్టాండ్ లో వసతులు సౌకర్యాలు లేక ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ గంటలకు రోడ్ల పైన నిలబడి ప్రయాణికులు బస్సుల కొరకు ఎదురు చూస్తుంటారనీ తెలిపారు. జగిత్యాల నుండి రైల్వే స్టేషన్ కు వెళ్లే మార్గంలో పడుతున్న ఇబ్బందులు , జగిత్యాల నుండి కరీంనగర్ వెళ్లే ప్రయాణికులు వాహనాలకు ఇబ్బందులు గురించి స్టేడియంలోకి వచ్చిన ప్రజలకు ఎల్ఈడి టీవీ ద్వారా దృశ్య ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు, ఈ సమస్యలను అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నట్లు తెలిపారు. అభివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఇస్తూ గెలిచిన తర్వాత విస్మరిస్తూ పబ్బం గడుపుతున్నారని, అభివృద్ధికి అడ్డం పడుతూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న నాయకులకు ఓట్లు వేస్తున్న ప్రజలు ఈ



సమస్యలపై ఆలోచించాలనీ శివశంకర్ కోరారు. కార్యక్రమంలో పిల్లి బాలకృష్ణ మానాల కిషన్, గైని లచ్చన్న, పడాల శ్రీనివాస్, జవాజి రవీందర్, వెంకటాద్రి, మొహమ్మద్ రషీద్, రాజేశ్వర్, మాకు రాజలింగం, కుంటాల కిషన్, ఓరుగంటి దయాకర్, ముద్ద కనకధారా, దిండుగార ప్రభాకర్, కస్తూరి లక్ష్మీపతి, సాంబార్ కళావతి పాల్గొన్నారు.

---



# అబద్దపు వాగ్దానాలతో అధికారంలోనికి కాంగ్రెస్ ప్రభుత్వం

## - మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**సూర్య గంగాధర**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆరు గ్యారెంటీలను అటకెక్కించారని తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని మోసం చేశారని చొప్పదండి మాజీ శాసనసభ్యుడు సుంకె రవిశంకర్ అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రైవేట్ బిల్లులను ప్రవేశపెడతారని, చిత్తశుద్ధి ఉంటే ఆమోదం చేయాలని డిమాండ్ చేశారు 100 రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి, తెలంగాణ ప్రజలు మోసం చేశారు సీఎం రేవంత్ రెడ్డి నాటి గవర్నర్ తమిళసై నిర్వహించిన ప్రసంగంలో నిన్ను సభలో ఆరు గ్యారెంటీలను చట్టబద్ధత చేసిందని, అసెంబ్లీ సాక్షిగా చెప్పారని ఈరోజు వరకు 6 గ్యారంటీలపై చట్టబద్ధత చేసిందా అని మీడియా ముఖంగా ప్రశ్నించారు. కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమే అమలు అవుతుంది. మిగతా ఏ గ్యారెంటీ అమలు కాలేదని విమర్శించారు.అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ లు ప్రైవేట్ బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెడతామని, గతంలో ప్రతిపక్షాలు ప్రైవేటు బిల్లులను ఆమోదం తెలిపిన సందర్భాలు అనేకం ఉన్నాయన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కంటే ముందు కాంగ్రెస్ పాలన ఉండేది ఆ క్రమంలో నారాయణపూర్ రిజర్వాయర్ పనులు విస్మరించిందని, టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక 2000 కోట్ల రూపాయలతో నారాయణపూర్ రిజర్వాయర్ ను అభివృద్ధి పరచామని, అన్నారు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసింది, కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ హయాంలో 60 వేల ఉద్యోగాలు ఇస్తే ఆ ఉద్యోగాలు మేమే ఇచ్చామని చెప్పుకుంటుంది కాంగ్రెస్ రేవంత్ రెడ్డి రాష్ట్ర బడ్జెట్లో మొండి చేయి చూపించింది కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ నిర్వాసితులకు స్థానిక ఎమ్మెల్యే ఇచ్చిన హామీ మేరకు నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

# పెళ్లి పేరుతో యువతిపై ఇద్దరు స్నేహితుల మోసం

## - బాధితురాలు ఫిర్యాదు

**సూర్య, వీణవంక**

వివాహం చేసుకుంటానని నమ్మించి ఒకరు, గత చరిత్ర సాకుగా చూపి మరొకరు తనను శారీరకంగా, మానసికంగ వేధించారని కరీంనగర్ జిల్లా వీణవంక గ్రామానికి చెందిన యువతి (27) ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు.బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం... వీణవంకకు చెందిన చీర నరేష్ అనే వ్యక్తి గతంలో స్వచ్ఛతను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా వాడుకున్నాడు. తీరా పెళ్లి ప్రస్తావన వచ్చేసరికి నిరాకరిం చడంతో, ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో నరేష్ స్నేహితుడైన సామ రాజ్ కుమార్ ఆమె వద్దకు వచ్చి, “నీ గురించి నాకు అంతా తెలుసు, నిన్ను ఎవరూ పెళ్లి చేసుకోరు, నేను పెళ్లి చేసుకుంటాను” అని మాయమాటలు చెప్పి లొంగదీసుకున్నాడు.అయితే, రాజ్ కుమార్‌తో ఆమె సన్నిహితంగా ఉన్న ఫోటోలను చీర నరేష్ వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేసి తన పరువు తీశాడని బాధితురాలు వాపోయారు. దీనిపై రాజ్ కుమార్‌ను నిలదీయగా, తనకు సంబంధం లేదని సమాధానం ఇచ్చి వారం రోజులుగా కనిపించకుండా పోయాడని ఆమె పేర్కొన్నారు. తన జీవితాన్ని నాశనం చేసిన సామ రాజ్ కుమార్, తన వ్యక్తిగత ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో పెట్టి వేధించిన చీర నరేష్‌పై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జల సంరక్షణ కోసం నడుంబిగించాలి

## - మేయర్ కోలగాని శ్రీనివాస్

**సూర్య కరీంనగర్**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా మానేరు పర్యావరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ జల సంరక్షణతోనే నీటి ఎద్దడి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమని అన్నారు. ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని పిలుపునిచ్చారు. సమితి అధ్యక్షుడు తోట లక్ష్మణరావు భూగర్భ జలాల పెంపుకు వాటర్ షెడ్, ఇంకుడు గుంతలు అవసరమని తెలిపారు.